అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com, epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 181 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 10 శనివారం ఆగస్టు 2024 పేజీలు: 18 వెల: రూ. 6/-

# భారీగా పెరగనున్న బీర్ల ధరలు



## దేశంలోనే మద్యం అమ్మకాల్లో తెలంగాణ 2వ స్థానం

## బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ సర్కార్

## అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులు ఎత్తేస్తామన్న రేవంత్‌రెడ్డి

## ఏడు నెలలు గడిచినా చర్యలు శూన్యం

## ధరలు పెంచాలంటూ ప్రభుత్వాన్ని కోరిన బ్రూవరీలు

రోజురోజుకు లిక్కర్ అమ్మకాలు జోరుగా పెరిగిపోతున్నాయి. అయితే ధర ఎంత ఉన్నా అమ్మకాలు మాత్రం ఆగవు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రంలో బీర్ల ధరలు పెంచాలనే ఆలోచేన చేస్తున్నట్లు తెలుస్తోంది.బ్రూవరీలు ప్రస్తుతం బీర్ల ధరలు గిట్టుబాటు కావడం లేదని ప్రభుత్వానికి విన్నవించాయి. 10 నుంచి 12 శాతం పెంచాలని ప్రతిపాదించాయి. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో బీర్ల అమ్మకాలు కూడా తగ్గాయి. ఈ నేపథ్యంలో ధరల పెంపునకు ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆలస్యం అన్నట్లుగా బ్రూవరీలు ఎదురు చూస్తున్నాయి.

ఎడిటర్ అనిల్‌కుమార్ ఆగస్టు 9, తెలంగాణలో మద్యం అమ్మకాలు గడిచిన పదేళ్లలో ఏ ఏడుకాయేడు రికార్డులను తిరగరాస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో కూడా లేనంతగా అమ్మకాలు సాగుతున్నాయి. దేశంలోనే తెలంగాణ మద్యం అమ్మకాల్లో రెండో స్థానంలో నిలిచింది అంటే ఏమేరకు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మద్యం అమ్మకాలను ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చుకుంది. జనంతో వీలైనంత ఎక్కువ మద్యం తాగించేందుకు బెల్టు షాపులను ప్రోత్సహించింది. ఎక్సైజ్ శాఖకు టార్గెట్ విధించి మరీ మద్యం అమ్మకాలు సాగించింది. ఇక మద్యం షాపుల లైసెన్స్ ఫీజులను భారీగా పెంచింది. మూడు నాలుగుసార్లు మద్యం ధరలను కూడా పెంచింది. ఇలా మద్యంతో కోట్ల రూపాయలు ఖజానాకు కూడబెట్టింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ కూడా అదే బాటలో పయనిస్తోంది. తాము అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులు ఎత్తేస్తామన్న రేవంత్‌రెడ్డి.. ఏడు నెలలు గడిచినా ఒక్క బెల్ట్ షాపును ముట్టుకోలేదు. మద్యం అమ్మకాలపై ఎలాంటి నియంత్రణ విధించలేదు. ఎంత తాగితే అంత తాగించండి

మిగతా 2లో

మిగిసిన పార్లమెంట్

# వర్షాకాల సమావేశాలు..

## ఉభయసభలు నిరవధిక వాయిదా



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి . ఇక ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా నీట్ లీకేజీ వ్యవహారం, రైల్వే భద్రత తదితర అంశాలు ఉభయ సభలను కుదిపేశాయి. పార్లమెంట్ సమావేశాలు గత నెల 22 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే.

2

సీఎం రేవంత్ తమ్ముడిపై

# అరెస్టు వారెంట్?

న్యూజెర్సీ కోర్టు జారీ: ఎన్నారై డేవిడ్

58,500 డాలర్లు అప్పు తీసుకొని తిరిగి ఇవ్వలేదని బాధితుడు డేవిడ్ ఆరోపణ

2



# రెవెన్యూ అధికారి ఇంట్లో నోట్ల గుట్ట

## రాష్ట్ర చరిత్రలో అత్యధిక నగదు స్వాధీనం

## నగదు నిల్వలను చూసి

## నివ్వెరపోయిన ఏసీబీ అధికారులు



2

# ఏడు రోజులు భారీ వర్షాలు

## 15 వరకు భారీ వానలు

## కేంద్ర వాతావరణ శాఖ హెచ్చరిక

దేశవ్యాప్తంగా మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. పశ్చిమ జార?ండ్, దక్షిణ హర్యానా మీదుగా తుఫాను ఏర్పడనుందని, దీని ప్రభావం సమీప ప్రాంతాలపై ఉంటుందని ఐఎండీ వెల్లడించింది.



2

# శ్రావణంలో పదవుల జాతర

## ఎప్పటి నుంచో నామినేటెడ్ పదవులు, కేబినెట్ విస్తరణపై కసరత్తు

## జంపింగ్‌లకు మంత్రి పదవులు ఇచ్చే ఛాన్స్ లేదు

## ఆరు పోర్టుపోలియోల ఖాళీలకు భారీ పోటీ

## లాబీయింగ్ చేస్తున్న దాదాపు 15 మంది

హైదరాబాద్ ఆగస్టు 9, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి చాలా కీలక విషయాలపై నిర్ణయాన్ని వాయిదా వేస్తూ వచ్చారు. అందులో ఒకటి మంత్రి వర్గ విస్తరణ, రెండోది పీసీసీ చీఫ్ నియామకం, మూడోది నామినేటెడ్ పోస్టుల భర్తీ. ఈ మూడు విషయాల కోసం కాంగ్రెస్ నేతలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఇదిగో విస్తరణ, అదిగో కొత్త పీసీసీ అంటూ రకరకాల లీకులు వచ్చాయి. కానీ అవేవీ నిజం కాదని తేలిపోయింది. అన్నింటికీ శ్రావణ మాసాన్ని ముహూర్తంగా చేసుకున్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం అమెరికా టూర్‌లో ఉన్న రేవంత్ రెడ్డి స్వరాష్ట్రానికి వచ్చిన తర్వాత ఢిల్లీ వెళ్తారని తెలుస్తోంది. అధినాయకత్వంతో ఈ మూడు విషయాలపై ఫైనల్‌గా మాట్లాడుకొని మంచి ముహూర్తం చూసుకని కీలక ప్రకటన చేస్తారని అంటున్నారు. ఇప్పటికే ఒక దఫా నామినేటెడ్ పదువులు భర్తీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంకా కీలకమైన విభాగాలు ఉండనే ఉన్నాయి. వాటిలో కొన్నింటినీ రెండో దఫాలో ప్రకటిస్తారని అంటున్నారు. మంత్రివర్గ విస్తరణ, తెలంగాణ పీసీసీ చీఫ్ నియామకం, నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఎప్పటి నుంచో కసరత్తు జరుగుతోంది.



వివిధ దఫాలు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్, ఇతర సీనియర్ నేతలు అధినాయకత్వంతో ఈ మూడు అంశాలపై చర్చించారు. ఇంతలో బీఆర్ఎస్ నుంచి కీలకమైన నేతలు కాంగ్రెస్‌లో చేరడంతో వారికి ఛాన్స్ ఇస్తారేమో అని మరికొందరు కంగారు పడి అధినాయకత్వానికి విన్నపాలు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌లోకి కొత్తగా వచ్చి చేరే వారిని కీలక పదువులు అప్పగించవద్దని చాలా మంది సీనియర్లు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు చాలా మంది పార్టీ కోసం కష్టపడి పని చేశారని వారినే పరిగణలోకి తీసుకోవాలని చెప్పుకొచ్చారు. దీన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకత్వం కొత్తగా

మిగతా 2లో

వరంగల్ ఎంజిఎంలో

# దారుణం

## కర్కశంగా వీధికుక్కలు దాడి

## నాలుగు రోజుల పసికందు మృతి



వరంగ ల్ ఎంజిఎం ఆసుపత్రి అత్యవసర విభాగం ఆవరణలో నాలుగు రోజుల పసికందును వీధికుక్కలు గుంపుగా పట్టుకొని లాక్కుంటూ దాడి చేసి చెవులు, తల భాగంలో కర్కశంగా కొరుకుతుంటే ఆస్పత్రి సెంట్రల్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్టేషన్ కానిస్టేబుల్ చూసి పసికందును కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే పసికందు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

2

### శ్రావణంలో పదవుల జాతర

పార్టీలో చేరే వారికి మంత్రిపదవులు ఇవ్వడం లేదని తేల్చి చెప్పినట్టు సమాచారం. ఇన్ని రోజులు వివిధ కారణాలతో మూడు విషయాలపై దాటవేత ధోరణితో వచ్చిన కాంగ్రెస్‌కు ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన టైం వచ్చింది. మరికొన్ని రోజుల్లో లోకల్ బాడీ ఎన్నికలు జరగనున్నాయి. అందులో కాంగ్రెస్ కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలంటే వారిని ప్రోత్సహించాల్సి ఉందని అంటున్నారు నేతలు. ఇప్పుడు ఇటు పీసీసీ చీఫ్‌గా అటు సీఎంగా రెండు పదవులను నిర్వహిస్తున్న రేవంత్‌కు నేతల సమన్వయం ఇబ్బంది మారుతోందని చెబుతున్నారు. అందుకే పీసీసీ చీఫ్ నియామకం కూడా తప్పనిసరికానుంది. ఖాళీగా ఉన్న ఆరు పోర్ట్‌పోలియోలకు మాత్రం భారీగా పోటీ ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. దాదాపు 15 మంది వరకు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారట. సామాజిక కోటాలు, స్థానికత అంశాలను తెరపైకి తీసుకొచ్చి మంత్రిగా అవ్వాలని తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్నారని టాక్ నడుస్తోంది. కొందరు రేవంత్ రెడ్డితో ప్రయత్నాలు చేస్తుంటే మరికొంత మంది నేరుగా అధినాయకత్వంతోనే సంప్రదింపులు జరుపుతున్నారని సమాచారం. తెలంగాణ పీసీసీ చీఫ్ పదవి మాత్రం బీసీ, లేదా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి ఇవ్వాలని ఓ అభిప్రాయానికి వచ్చినందున ఆ సామాజిక వర్గ నేతలే లాబీయింగ్ చేసుకుంటున్నారు.

### ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి . ఇక ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా నీట్ లీకేజీ వ్యవహారం, రైల్వే భద్రత తదితర అంశాలు ఉభయ సభలను కుదిపేశాయి. పార్లమెంట్ సమావేశాలు గత నెల 22 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలి రోజు 2023-24 ఆర్థికసర్వేను ఆర్థిక మంత్రి లోక్ సభలో ప్రవేశపెట్టారు. 'భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటూ భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు పటిష్టంగా ఉంది' అని ఈ ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. ఆ తర్వాత 23వ తేదీన 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్డీయే కూటమి ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్‌పై ఉభయ సభల్లో వాడీవేడిగా చర్చ కొనసాగింది. చర్చ అనంతరం కేంద్ర బడ్జెట్‌కు సభ ఆమోదం తెలిపింది. ఇక ఈ సమావేశాలు ఆగస్టు 12వ తేదీ వరకూ కొనసాగుతాయని ప్రభుత్వం ముందే ప్రకటించినప్పటికీ ఉభయ సభలు ముందుగానే నిరవధికంగా వాయిదా పడ్డాయి.

### వరంగల్ ఎంజీఎంలో దారుణం

**వరంగల్ ఆగస్టు 09:** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో కుక్కల బెడద రోజురోజుకీ పెరిగిపోతోంది. వీ ధికుక్కలు చిన్నారుల పాలిట మృత్యుదేవతలుగా మారుతున్నాయి. తాజాగా శు క్రవారం రాత్రి సమయంలో వరంగ ల్ ఎంజీఎం ఆసుపత్రి అత్యవసర విభాగం ఆవరణలో నాలుగు రోజుల పసికందును వీధికుక్కలు గుంపుగా పట్టుకొని లాక్కుంటూ దాడి చేసి చెవులు, తల భాగంలో కర్కశంగా కొరుకుతుంటే ఆస్పత్రి సెంట్రల్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్టేషన్ కానిస్టేబుల్ చూసి పసికందును కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే పసికందు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పసికందు మృతి చెందిన ఘటన ఆస్పత్రిలోని స్థానికులు అందరి మనసులను కలచివేసింది.మృతి చెందిన పసికందును కుక్కలు లాక్కొచ్చాయా? మృతి చెందిన శిశువు ఆడనా, మగనా.. అనేది తెలియరావడం లేదు. పసికందును సగం తినడంతో గుర్తుపట్టడం కష్టంగా ఉంది. ప్రాణంతోనే ఉన్న పసికందుపై దాడి చేసి చంపేశాయా..! పసికందు తల్లిదండ్రులు ఎవరు? ఈ శిశువును ఎక్కడి నుండి తీసుకొచ్చాయి.. అనే కోణంలో వైద్యులు, పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ అనంతరం పూర్తి విషయాలు తెలిసే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం మృతి చెందిన పసికందును ఎంజీఎం మార్చురీలో భద్రపరిచారు.

పిల్లల విభాగం ముందు కుక్కల స్వైరవిహారం

వరంగల్ ఎంజీఎం పిల్లల విభాగం ముందు ఆవరణలో రాత్రి వేళల్లో వీధికుక్కలు గుంపులుగా తిరుగుతూ పిల్లల అత్యవసర విభాగం మొదటి అంతస్తు మెట్లపై నిద్రిస్తున్నట్లు రోగి అటెండర్లు చెబుతున్నారు. గతంలో పిల్లల విభాగం ఆవరణ ముందు రాత్రి వేళలో కుక్కల దాడిలో ఓ మహిళ నేలపై పడిపోయింది. అక్కడున్న సెక్యూరిటీ గమనించి ఆ మహిళకు కుక్క కాటు నుండి తప్పించి కాపాడారని ఆస్పత్రి సిబ్బంది అన్నారు. రాత్రివేళ ఎంజీఎం అత్యవసర విభాగంలోని కొన్ని వార్డులలో కుక్కలు తిరుగుతున్నట్లు పలువురు రోగులు చెబుతున్నారు. ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో కుక్కల బెడదను నివారించేందుకు శాశ్వత ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని, ఆస్పత్రి సెక్యూరిటీ అప్రమత్తంగా ఉండాలని పలువురు రోగులు కోరుకుంటున్నారు.

### భారీగా పెరగనున్న బీర్ల ధరలు ?

అన్నట్లుగా సైలెంట్‌గా ఉండిపోయారు. వేసవిలో బీర్ల కొరత తీర్చేందుకు కొత్త బీర్ల తయారీ కంపెనీలకు అనుమతులు కూడా ఇచ్చారు. ఇలా మద్యపానాన్ని తనవంతుగా ప్రోత్సహిస్తోంది కాంగ్రెస్ సర్కార్. రోజురోజుకు లిక్కర్ అమ్మకాలు జోరుగా పెరిగిపోతున్నాయి. అయితే ధర ఎంత ఉన్నా అమ్మకాలు మాత్రం ఆగవు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రంలో బీర్ల ధరలు పెంచాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.బ్రూవరీలు ప్రస్తుతం బీర్ల ధరలు గిట్టుబాటు కావడం లేదని ప్రభుత్వానికి విన్నవించాయి. 10 నుంచి 12 శాతం పెంచాలని ప్రతిపాదించాయి. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో బీర్ల అమ్మకాలు కూడా తగ్గాయి. ఈ నేపథ్యంలో ధరల పెంపునకు ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆలస్యం అన్నట్లుగా బ్రూవరీలు ఎదురు చూస్తున్నాయి.ఇదిలా ఉంటే రాష్ట్రంలో ఆరు బ్రూవరీల్లో ఏటా 68 కోట్ల లీటర్ల బీరు తయారు చేస్తున్నాయి. ఆ బీరును తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ కొనుగోలుచేసి.. మద్యం దుకాణాలకు సరఫరా చేస్తోంది. ఈ నేపథ్యంలో 12 బీర్ల కేసుకుగాను బ్రూవరీలకు బేవరేజెస్ కార్పొరేషన్ రూ.289 చెల్లిస్తోంది. పన్నులన్నీ కలుపుకొని కేసుకు రూ.1,400 చొప్పున రిటైలర్లకు (మద్యం దుకాణాలు) విక్రయిస్తుందగా.. ఇతర ఖర్చులన్నీ కలిపి మద్యం దుకాణాలవారులు కేసు రూ.1,800 చొప్పున విక్రయిస్తున్నారు. అంటే ఒక్కో బీరుకు ప్రభుత్వం బ్రూవరీల నుంచి కేవలం రూ.24.08కి కొనుగోలు చేస్తుంది. మద్యం షాపులకు ఒక్కో బీరును రూ.116.66 ధరకు అమ్ముతుంది. వినియోగదారు నుంచి రూ.150 వసూలు చేస్తున్నారు. రాష్ట్రంలో బీర్ల డిమాండ్‌కు తగ్గట్టు ప్రభుత్వ ఆర్డర్లపై బ్రూవరీలు బీర్లను ఉత్పత్తి చేస్తాయి.ఇక బీర్ల ధరలపై ప్రభుత్వం, బ్రూవరీలు రెండేళ్లకోసారి ఒప్పందం కుదుర్చుకుంటాయి. గడువు పూర్తయ్యాక ధరలను సవరిస్తాయి. ప్రతి రెండేళ్లకూ బ్రూవరీలకు చెల్లించే ధరను ప్రభుత్వం దాదాపు 10 శాతం మేర పెంచుతూ ఉంటుంది. చివరిసారిగా 2022 మేలో 6 శాతంచొప్పున రెండుసార్లు పెంచింది. నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈసారి 2025 శాతం పెంచాలంటూ బ్రూవరీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈ మేర పెంచినట్లయితే ధరలను పెంచాల్సి ఉంటుంది. దీంతో ఈ ప్రభావం మందుబాబులపై పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 10 నుంచి 12 శాతం పెంపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. ధరలు పెంచాలని నిర్ణయిస్తే కేవలం బీర్లపైనే ఉండనుంది. మిగతా వాటి ధరలు అలాగే ఉండనున్నట్లు తెలుస్తోంది

### సీఎం రేవంత్ తమ్ముడిపై అరెస్టు వారెంట్?

హైదరాబాద్, ఆగస్టు 9 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ్ముడు ఎనుముల కొండల్‌రెడ్డిపై అమెరికా కోర్టు వారెంట్ జారీ చేసినట్టు తెలిసింది. కొండల్‌రెడ్డి దంపతులు ప్రవాస భారతీయుడి నుంచి అప్పు తీసుకొని తిరిగి చెల్లించకపోవడంతో, సదరు ఎన్నారై కోర్టును ఆశ్రయించగా, కొండల్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైనట్టు సమాచారం. ఇదంతా నిజమేనని బాధితుడు డేవిడ్ ఒక యూట్యూబ్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. వివరాలు బాధితుడి మాటల్లోనే.. '1972లో అమెరికాకు వచ్చి ఇక్కడే స్థిరపడ్డాను. నా మేనల్లుడు రఘోత్తంకు ఎరుపుల కన్సల్టింగ్ సంస్థ ద్వారా కొండల్‌రెడ్డి పరిచయమయ్యారు. రఘోత్తం, కొండల్‌రెడ్డి కలిసి కొంతకాలం కన్సల్టింగ్ సంస్థను నడిపారు. మనస్పర్థలు, వివాదాల కారణంగా విడిపోయారు.సొంతంగా బిజినెస్ పెడతామంటూ కొండల్‌రెడ్డి దంపతులు డబ్బుల కోసం నన్ను సంప్రదించారు. వారిపై సానుభూతితో 58,500 అమెరికా డాలర్లు ఇచ్చాను. వారిచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయి. దాంతో ఆధారాలతోసహా న్యూజెర్సీ సుపీరియర్ కోర్టులో కొండల్‌రెడ్డిపై క్రిమినల్ కేసు ఫైల్ చేశాను. విచారణ జరిపిన కోర్టు కొండల్‌రెడ్డికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది.అరెస్టు వారెంట్ కూడా జారీచేసింది. కొండల్‌రెడ్డి అమెరికాను విడిచి వెళ్లడంతో నాటినుంచి ఆయన ఆచూకీ కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఒకవేళ కొండల్‌రెడ్డి అమెరికాకు వస్తే నేర చరిత్ర ఆధారంగా పోలీసులు అతడిని అరెస్టు చేస్తారు' అని పేర్కొన్నారు. కొండల్‌రెడ్డి తన దగ్గర అప్పు తీసుకున్నట్టు ఉన్న చెక్స్, ప్రామిసరి నోట్సు, కోర్టు తీర్పులు, ఇతర ఆధారాలు ఇవేనంటూ అంటూ వాటిని మీడియా చూపించారు.

### రెవెన్యూ అధికారి ఇంట్లో నోట్ల గుట్ట

నిజామాబాద్: ఏసిబి వలలో భారీ తిమింగలం పట్టుబడింది. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా అధికారులు అభివర్ణించారంటే నిందితుడు ఏమేరకు ఆస్తిపాస్తులను వెనకేసుకొచ్చాడో ఇట్టే అర్థమవుతుంది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన ఇంట్లో రూ.2.93 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆయన బ్యాంకు ఖాతాలో మరో కోటి రూపాయలు ఉన్నట్టు గుర్తించారు. 50 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలతో పాటు విలువైన 17 ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.6.07 కోట్ల రూపాయలుగా ఎసిబి అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా ఎసిబి అధికారులు పేర్కొంటున్నారు. ఎసిబి డిఎస్పి నేతృత్వంలో శుక్రవారం తెల్లవారుజామున నగరంలోని వినాయక్‌నగర్‌లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంటికి వెళ్లి సోదాలు మొదలుపెట్టారు. అదే సమయంలో మూడుచోట్ల ఎసిబి అధికారులు తనిఖీలు చేశారు. ఆయా సోదాల్లో భాగంగా ఆయన ఇంట్లో భారీగా నగదు లభ్యం కావడంతో కౌంటింగ్ మిషన్‌లను అప్పటికప్పుడు తెప్పించి నగదును లెక్కించారు. నగదు నిల్వలను చూసి ఎసిబి అధికారులు సైతం నివ్వెరపోయారు. చిన్న చిన్న మూటల్లో 500 రూపాయలను కట్టలు కట్టి ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆయన ఇంట్లో ఉన్న ఆభరణాలతో పాటు నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలలో విలువైన స్థలాలకు సంబంధించి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాల విలువ సుమారు 6 కోట్ల పైచిలుకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అలాగే నరేందర్‌తో పాటు ఆయన భార్య, తల్లి బ్యాంకు ఖాతాల్లోనూ కోటి రూపాయలు సైతం గుర్తించారు. నిందితుడు నరేందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నరేందర్ మున్సిపాలిటీలో క్లర్క్‌గా ప్రస్థానం మొదలుపెట్టి రెవెన్యూ అధికారిగా 20 ఏళ్లుగా పాతుకుపోయి పనిచేస్తున్నాడు. గతంలోనూ అధికారులు నరేందర్ అక్రమాలను గుర్తించి ఒక్కసారి సస్పెండ్ చేశారు. తాజా దాడులు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి.


### ఏడు రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్, ఆగస్టు 9 : దేశవ్యాప్తంగా మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. పశ్చిమ జార?ండ్, దక్షిణ హర్యానా మీదుగా తుఫాను ఏర్పడనుందని, దీని ప్రభావం సమీప ప్రాంతాలపై ఉంటుందని ఐఎండీ వెల్లడించింది. ద్రోణి కారణంగా రుతుపవనాలు కూడా వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా వ్యాపించాయని తెలిపింది. శుక్రవారం నుంచి ఈ నెల 15 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో మరో వారం పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శు క్రవారం కూడా పలు జిల్లాల్లో చిరుజల్లులు పడ్డాయి. రాష్ట్రంలో గత 24 గంటల్లో జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్‌లో అత్యధికంగా 3.27 సెం.మీ వర్షపాతం నమోదైంది.

## హైదరాబాద్‌లో గ్రీన్ డాటా సెంటర్

రూ.3,350 కోట్ల పెట్టుబడి పెట్టనున్న ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్

హైదరాబాద్, ఆగస్టు 9 రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అమెరికాలో విస్తృత ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఇప్పటికే 11 కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. తాజాగా హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత గ్రీన్ డాటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ సంస్థ ప్రకటించింది. ఇందుకోసం దశలవారీగా 400 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.3,350 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్టు వెల్లడించింది. %ఈ సంస్థ చైర్మన్ వెంకట్ బుస్సా శుక్రవారం అమెరికాలో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమై తమ విస్తరణ ప్రణాళికలను వివరించారు. హైదరాబాద్‌లో నెలకొల్పే డాటా సెంటర్‌తో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ సేవల్లో అంతరం తగ్గడంతోపాటు ఈ-సేవ, ఈ-పేమెంట్, ఈ-ఎడ్యుకేషన్ వంటి ప్రభుత్వ సేవలు అందరికీ అందుబాటులోకి వస్తాయని తెలిపారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# వక్ఫ్ చట్టం యధావిధిగా కొనసాగించాలి

వక్ఫ్ చట్టం సవరణ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలి

– ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్ -ఉల్ -హక్( ఖమర్).



అక్షర విజేత ఖమ్మం :-వక్ఫోర్డుచట్టాన్నిసవరించేందుకు వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 1995 వక్ఫ్ చట్టంలోని పలు నిబంధనలను సవరించాలనికేంద్రంభావిస్తోంది. వక్ఫ్ చట్టం యధావిధిగా కొనసాగించాలని వక్ఫ్ చట్టం సవరణ కు ప్రయత్నిస్తున్న బీజేపీ పార్టీ కి గుణపాఠం చెప్పాలని ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్ -ఉల్ -హక్( ఖమర్) అన్నారు.వక్ఫ్ చట్టం సవరణ బిల్లు ను అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం ముస్లిం మతాన్ని టార్గెట్ చేస్తూ వక్ఫ్ చట్టం సవరణ చేసి మైనార్టీల ఆస్తులు కొల్లగొట్టాలని చూస్తుందని అన్నారు. పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీతో పాటు మిగతా రాజకీయ పార్టీలు కలిసి రావాలని సవరణ చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకించాలని కోరారు.ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేస్తున్న నూతన చట్టాల పట్ల బిజెపి పార్టీ వైఖరిని ముస్లిం మేధావులు ముస్లిం సమాజం ఇతర రాజకీయ పార్టీలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

## ఖమ్మం లో ఘనంగా ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవం



అక్షర విజేత ఖమ్మం టౌన్ :- ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ , గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి పాల్గొన్నారు . స్థానిక పెవిలిన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ వరకు గిరిజనుల సాంస్కృతిక సాంప్రదాయాలు తో వివిధ వేషధారణతో కొయ్య నృత్యాలు డప్పు వాయిదాలతో అనేకమంది స్టూడెంట్స్ తో కలిసి భారీ ర్యాలీని నిర్వహించారు అనంతరం సంఘ నాయకులు మాట్లాడారు . ఆదివాసుల లోనే 33 తెగల వారందరూ ఐక్యంగా కలిసికట్టుగా ఉండి గిరిజన చట్టాల అమలు కోసం పోరాడాలని సూచించారు . గిరిజనుల హక్కుల కోసం రావాల్సిన రాయితీలు మరియు విద్యా , వైద్య , ఆరోగ్య , ఉద్యోగాల కోసం గట్టిగా ప్రయత్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో టి జి బి ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శోభన్ నాయక్ , అఖిల భారత గిరిజన ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు గరిక శ్రీనివాస్ , సంఘాల నాయకులు ఎన్.శంకర్ నాయక్ , పుట్టబంతి బాలస్వామి , శ్రీరామ్ ప్రసాద్ , బిచ్చు , భూక్య వీరభద్రం నాయక్ , బానోత్ కిషన్ నాయక్ , బానోత్ శ్రీకాంత్ నాయక్ ,బస్కినాయక్ , రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ లో పాలమూరు వాయిస్

## ప్రజా సమస్యలపై గళం విప్పిన డి కె అరుణమ్మ



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరోమహబూబ్ నగర్ ఎంపీగా తొలిసారి పార్లమెంట్ లో మాట్లాడిన ఎంపీఅరుణమ్మ తొలి సమావేశాల్లోనే పార్లమెంట్ లో మాట్లాడే అవకాశం కల్పించిన డిప్యూటీ స్పీకర్ కు ధన్యవాదాలు 2047 కల్లా ప్రధాని మోదీ వికసిత్ భరత్ సంకల్పం నెరవేతుందన్న నమ్మకం ఉన్నది ఒక విజనరీ నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో నేను మహబూబ్ నగర్ ఎంపీ గా గెలిచాను మహబూబ్ నగర్ ఎంపీగా నన్ను గెలిపించిన నా పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు, ఓటర్లందరికి ధన్యవాదాలు ఎంపి అరుణమ్మ సైనిక్ స్కూల్ ప్రస్తావనజీరో అవర్ లో నారాయణపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటు ఆవశ్యకతను కేంద్ర దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ అరుణమ్మ సైనిక్ స్కూల్ ప్రక్రియపై కేంద్రం చొరవ చూపాలి వేగవంతం చేయాలి ఎంపీ అరుణమ్మ నా నియోజకవర్గ ప్రజల ప్రతిపాధనల ప్రకారం కేంద్రం ఇప్పటికే మంజూరు చేసినప్పటికి.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం భూసేకరణ చేయకుండా నిర్లక్ష్యం చేసింది: ఎంపీ అరుణమ్మ -జిల్లాలోని ఎక్లాస్పూర్ వద్ద 50 ఎకరాల భూమి అందుబాటులో ఉందని సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని కోరిన ఎంపీ అరుణమ్మ ఉమ్మడి పాలమూరు జిల్లాలో సైనిక్ స్కూల్ లేదని, ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత, అవసరం ఎంతైనా ఉందని సభ ద్వారా కేంద్ర రక్షణ శాఖ మంత్రిని కోరిన ఎంపీ అరుణమ్మ

## 169మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి పొంగులేటి

పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యమని వెల్లడి

ఖమ్మం రూరల్ మండలంలో 169 మందికి లబ్ధి

–సాయి గణేష్ నగర్ లో తీజ్ సంబరాల్లో పాల్గొన్న శీనన్న



అక్షర విజేత ఖమ్మం:–అనారోగ్య సమస్యలతో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్యచికిత్స పొందిన పేదవారికి ఆర్థిక తోడ్పాటునిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పంపిణీ చేశారు. గురువారం ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 169 మంది లబ్ధిదారులకు రామ్ లీలా ఫంక్షన్ హాల్లో రూ. 50లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకోసమే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తున్నానుని అన్నారు. గత ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని, గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు నిధులు విడుదల చేయకుండా బీఆర్ఎస్ సర్కారు తాత్సారం చేసిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అలా ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో పెండింగ లో ఉన్న ఫైళ్లకు కూడా నిధులు మంజూరు చేసి.. చెక్కులను అందజేస్తున్నామని అన్నారు.

తీజ్..జోష్ –స్థానిక సాయి గణేష్ నగర్ లో గురువారం రాత్రి నిర్వహించిన బంజారాల తీజ్ వేడుకలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. కాసేపు వారితో కలిసి సంప్రదాయబద్ధంగా కోలాటమాడి.. అందరిలో జోష్ నింపారు. బంజారాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు రామ్మూర్తి నాయక్, భుజంగ రెడ్డి, వీరారెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, రవి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా నిర్మాణానికి విరాళం

దేశభక్తిని చాటుకున్న కోదాడ ముస్లిం సోదరులు

అక్షరవిజేత కోదాడకోదాడ పట్టణంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణానికి



కోదాడ ముస్లిం సోదరులు శుక్రవారం చిన్న మసీదులో 5000 రూపాయల విరాళాన్ని నిర్వాహకులకు అందజేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని ఆగస్టు 15న జరిగే ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎవరికి తోచినంత వారు ఇంతటి గొప్ప కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు గుండా. మధుసూదన్, జగిని.ప్రసాద్, గుండపునేని. నాగేశ్వరరావు పాల్గొన్నారు

## మంత్రులు పర్యటన సందర్భంగా కోదాడలో పటిష్ట బందోబస్తు



అక్షరవిజేత కోదాడకోదాడ పట్టణంలో మంత్రి తుమ్మల. నాగేశ్వరరావు ఖమ్మం నుండి నాగార్జునసాగర్ సుంకి శాల ప్రాజెక్టు పరిశీలనకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క లతో కలిసి హెలికాప్టర్లో వెళ్లాల్సి ఉండగా కొద్దిసేపు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి క్యాంపు కార్యాలయంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం చుట్టూ పరిసరాల్లో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు

## ఘనంగా నాగుల పంచమి

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–కొమురం భీం జిల్లా



రెబ్బన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థానంలో నాగుల పంచమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు పెంచికల్ పెట్ ఎమ్మార్వో సరిత కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవారికి ఓడి బియ్యం పోసి, నగా దేవతకుపుట్టలో పాలు పోసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారువచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు దేవార వినోద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు

అక్షర విజేత

# సీపీఐ నాయకురాలు ఎలమద్ది తులశమ్మ మృతి బాధాకరం..



**అక్షరవిజేత కోదాడ** తమ్మర గ్రామానికి చెందిన సిపిఐ నాయకురాలు ఎలమద్ది తులశమ్మ (90) సంవత్సరాలు మృతి పట్ల సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు తులసమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు తరాలుగా తులశమ్మ కుటుంబ సిపిఐ పార్టీ పక్షాన ఉంటూ అనేక ఉద్యమాల్లో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. తులసమ్మ మృతి పార్టీకి తీరంలోటని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఏఐటీయూసీ నాయకులు మేకల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు మాతంగి ప్రసాద్ బొల్లు ప్రసాద్ రామకృష్ణ కోటేశ్వరరావు కాటంరాజు తులసమ్మ కుమారులు వెంకటేశ్వర్లు నారాయణరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# భక్తి శ్రద్ధలతో నాగపంచమి వేడుకలు

**అక్షర విజేత,చొప్పదండి:** శ్రావణమాసంలో వచ్చే నాగపంచమి పండగను శుక్ల పంచమి రోజున జరుపుకోవడం



ఆనవాయితీ శుక్రవారం రోజున చొప్పదండి పట్టణంలో భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి పండుగను పట్టణంలోని మహిళలు పుట్టలో పాలు పోసి నైవేద్యాలు సమర్పించి పూజలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు ఉదయం నుండే మహిళలందరూ పుట్ట దగ్గరికి వచ్చి భక్తితో పూజలు ఆచరించారు

# ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టు కు దరఖాస్తుల ఆహ్వానం

**అక్షర విజేత,చొప్పదండి:** కరీంనగర్ జిల్లా చొప్పదండి కేజీబీవీ పాఠశాలలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్ట్ భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు ఈ పోస్టుకు ఇంటర్మీడియటవిద్యార్హతలతో తో పాటు ఏఎన్ఎం ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని తెలిపారు ఈ ఎంపిక కాంట్రాక్టు పద్ధతిలో ఉంటుందని ఎంపికైన అభ్యర్థికి నెలకు 14300 గౌరవ వేతనం అందిస్తారని అర్హులైన మహిళా అభ్యర్థులు ఈనెల 14 లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు అర్హులైన మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరు

# రైతుల పై మొసలి కన్నీరు కారుస్తున్న హరీష్ రావు

**కాలువలు తవ్వకుండా అడ్డుకుంటున్న హరీష్ రావు.**

**నీటి విడుదల లేఖల పేరుతో అసత్య ప్రచారం.**

**డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్.**



**అక్షర విజేత సిద్దిపేట** అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని ఎమ్మెల్యే హరీష్ రావు అధికారం పోగానే రైతుల పేరుతో డ్రామాలాడుతున్నాడని డిసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు.శుక్రవారం నాడు చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ,అధికారం ఉన్నప్పుడు రైతుల పట్టించుకోని హరీష్ రావు ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారాస్తూ మరోసారి రైతులను మోసం చెస్తుండన్నారు .నియోజకవర్గంలోరెండు ప్రాజెక్టులు రంగనాయక సాగర్ , అన్నపూర్ణ సాగర్ లో ఉంటే ఒకే ప్రాజెక్టుకు రెండు రకాల పరిహారాలు అందించింది ,రైతులను ముంచింది మంత్రి హరీష్ రావు కాదా అని ప్రశ్నించారు.సిద్దిపేట నియోజకవర్గంలో రెండు ప్రాజెక్ట్ లు ఉంటే నీటిపారుదల శాఖ మంత్రి గా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు డ్యామ్ లనుండి నుండి చౌడారం మీదుగా కమ్మర్లపల్లి చెరువు ,కొండెంగల కుంట ,బిక్కబండ ,అల్లీపూర్ ,మల్లారం ,ఓగులాపూర్, మేడిపల్లి, కాసారం పల్లి, చెల్కలపల్లి వీటితో పటు పలు గ్రామాల చెరువులకు ,కుంటలకు ,కాలువలు తవ్వకుండ కాలయాపన చేసి ,రైతులతో జీవితాలతో చెలగాటం అడి ఇప్పుడు రైతుల గురుంచి మాట్లాడం సిగ్గుచేట అన్నారు . హరీష్ రావ్ తన అనుచరుల భూములనుండి కాలువలు తవ్వకుండా ఉండుట కోసం భూసేకరణ చేయనియ్యడం లేదని మండి పడ్డారు .చిత్తశుద్ధి ఉంటే గాడిచెర్ల పల్లి నుండి వివిధ గ్రామాలకు వెళ్ళే కాలువలు తవ్వడానికి ప్రభుత్వనికి సహకరించాలని డిమాండ్ చేసారు.అంతే కాకుండా వెంటనే అధికారులను పిలిచి ,రివ్యూ చేసి ,ల్యాండ్ అక్విషన్ చేసేవిదంగా చెర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.అదే విదంగా అసంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు రంగనాయక సాగర్ ,అన్నపూర్ణ సాగర్ ల కు నీటివిడుదల కోసం ఉన్నతాధికారులకు లేక రాసి ,నీటి విడుదలకు అనుమతులు తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకొని హరీష్ రావు ప్రభుత్వానికి ఓ లేక రాసి తనద్వారా నీటిని విడుదల చేయించామని డబ్బాకొట్టుకోవడం సిగ్గుమాలిన తనానికి నిదర్శనమన్నారు.దీనికి తన అనుచరుల ద్వారా స్వంత డబ్బాకొట్టుకోవడం మాని ప్రజల కోసం పనిచేయాలన్నారు .కార్యక్రమం లో మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాములు, సెక్రటరీ కోరిమి రాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, యూత్ కాంగ్రెస్ సెక్రటరీ మాసం శేషు, న్సువి న్సూయ్ మండల అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మైనార్టీ సెల్ జిల్లా సెక్రటరీ ఎండి య్యూఫ్, మైనారిటీ మండల అధ్యక్షులు మహమ్మద్ పాషా,గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు గుడిమల్ల మల్లేశం, మందపల్లి సంపత్, గొట్టపర్తి చందు, తాళ్ల రాజు, నాయకులు సిద్దుల కుమారస్వామి,చిక్కుడు అనిల్,లెంకలపెల్లి భాస్కర్ ఆయా తదితరులు పాల్గొన్నారు

# రుణమాఫీ తో కాంగ్రెస్ డ్రామాలు

**పట్టాపాస్ బుక్ ఉన్న ప్రతీ రైతుకు రుణమాఫీ వర్తించాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్-**

**మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్**

**అక్షరవిజేత, పాపన్నపేట** రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతూ రైతులను మోసం చేస్తుందని మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సభ్యులు పంజా విజయ్ కుమార్ లు తీవ్రంగా విమర్శించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని దుర్గమ్మ గైని వద్ద జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుణమాఫీ కి సంబంధించి రైతుల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను మాయమాటలతో మోసం చేసి గద్దెనెక్కి రుణమాఫీ పేరుతో డ్రామాలు చేస్తుందని ఆరోపించారు.రుణమాఫీ కోసం బ్యాంకుల వద్దకు వెళ్తే రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రేషన్ కార్డు లో ఉన్న ఒకరికి మాత్రమే రుణమాఫీ చేయడం తగదని, అసెంబ్లీ ఎన్నికల హామీల్లో ఇచ్చినటువంటి వాగ్దానం ప్రకారం పూర్తి స్థాయిలో పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించాలన్నారు. లేకుంటే ఆగస్టు 15 తర్వాత రైతులతో జిల్లా కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ఎన్నికల హామీని పూర్తిస్థాయిలో అమలు చేసి, కోర్రీలు వేయకుండా, పట్టాపాస్ బుక్ ఉన్న ప్రతీ రైతుకు రుణమాఫీ అమలు చేయాలని కోరారు.రైతులందరికీ రుణమాఫీ వర్తించకపోతే రాబోయే రోజుల్లో రైతులతో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు బీకొండ రాములు, అసెంబ్లీ కన్వీనర్ మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఏసు రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు సిద్దిరాములు, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




# ఉద్యమానికి ఊపిరి పోసింది జగిత్యాల జర్నలిస్టులే

**విలేఖరులను చిన్న చూపు చూడడం తగదు**

**వెంటనే ఇండ్ల స్థలాలు ఇచ్చి - నిర్మాణం చేపట్టాలి**

**కోరుట్ల మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్.**

**అక్షర విజేత జగిత్యాల ప్రతినిధి** జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో గత ఏడు రోజులుగా కొనసాగుతున్న జర్నలిస్టుల నిరసన దీక్షకు శుక్రవారం కోరుట్ల మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హాజరై దీక్షలకు సంఘీభావం తెలిపారు.ఈ మైనారిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధికి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో చల్ల బడిన ఉద్యమానికి ఊపిరి పోసింది జగిత్యాల జీల్లా జర్నలిస్టులేనని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఉద్యమ కాలంలో పనిచేసిన జర్నలిస్టులను కూడా గుర్తించక పోవడం బాధాకరం అన్నారు.వెంటనే స్థానిక ఎమ్మెల్సీలు టి.జీవన్ రెడ్డి, ఎల్.రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్, పాలక వర్గం నిర్ణయించుకొని జగిత్యాల జర్నలిస్టులకు అందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం కూడా ప్రభుత్వం ద్వారా చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్ట్ సంఘాలన్నీ ఏకమై ఉద్యమాలను మరింత ఉధృతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇండ్ల స్థలాలు - ఇండ్లు ఇచ్చేది ఈ నాయకుల బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు.మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధికి మాట్లాడుతూ జర్నలిస్టుల దీక్షకు మేము మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఇకముందు చేసే ఉద్యమాలలో కూడా బాధ్యతగా పాల్గొంటామని హామీ ఇచ్చారు.ప్రధాన కార్యదర్శి మీర్జా ముక్రం బైగ్,ఎండీ ముజహిద్, ఎం ఏ జమీల్, ఎండీ రఫీ, ఎండీ మసీద్దీన్, మొమ్మద్ హుసైన్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పాఠశాలల సమయంలో మార్పు చేయాలి

**పీఆర్ టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్ మల్లారెడ్డి**

**అక్షరవిజేత,పాపన్నపేట**ప్రాథమిక పాఠశాలలో పాత పద్ధతిలో టైం టేబుల్ ను కొనసాగించాలని పీఆర్ టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యకులు ఎల్ మల్లారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.విద్యార్థులకు పాఠశాలలో 40 నిమిషాలు బోధన సమయం ఎక్కువగా కావడంతో విద్యార్థులు ఒత్తిడి కి గురవుతున్నారన్నారు. గతంలో ఉదయము 9:00 నుండి సాయంత్రం 3. 35 నిమిషముల వరకు పాఠశాల సమయపాలన ఉండేది, కానీ ఇప్పుడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.15 నిమిషాల వరకు నడుపుతున్నారని దీంతో విద్యార్థులు సాయంత్రం సమయంలో బాగా మానసికంగా, శారీరకంగా స్ట్రెస్ కు గురై విద్యార్థులు నీరసపడుతు ఆందోళనకు గురవుతున్నారన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం గ్రహించి విద్యార్థుల ఆరోగ్యం పై పడకుండా ప్రాథమిక పాఠశాలల సమయాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని మల్లారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## ఏడి నరసింహారావును మర్యాదపూర్వకంగా కలిసిన సహకార సంఘం అధ్యక్షులు లింగ ముదిరాజ్

రంగారెడ్డి మత్స్య పారిశ్రామిక శాఖ ఏ డి అధికారి నర్సింహా రావు,ని కందుకూరు మండల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుపూలగాజుల లింగం ముదిరాజ్,ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా హడాహక్ మిటీ సభ్యులు దుస వెంకటేష్ ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్ కందుకూరు మండల్ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి సన్నిల వెంకటేష్ ముదిరాజ్ కందుకూరు మండలం మత్స్య సహకార సంఘం ప్రధాన కార్యదర్శి ఉదయ్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు ఢిల్లీ బాలకృష్ణ ముదిరాజ్ తేరటి శ్రవణ్ కుమార్ కార్యదర్శి నీలం శ్రీనివాస్ ముదిరాజ్, కోశాధికారి అంబటి కృష్ణ ముదిరాజ్,సలహాదారు కందటి సత్తయ్య ముదిరాజ్, మరియు లేమూరు మత్స్య సహకారా సంఘం అధ్యక్షుడు జక్కుల కృష్ణముదిరాజ్ మామిళ్ల రాజు ముదిరాజ్, బుట్టి మహేందర్ బాలుగాని సుదర్శన్ ముదిరాజ్, అరిగే రవీందర్ ముదిరాజ్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# గిరిజనులు తీవ్రవాదులు కాదు



**అడవులలో ఖనిజ దోపిడీతగదు–**
**రాజ్యాంగబద్ధ గిరిజన చట్టాలనుపరిరక్షించాలి**
**గిరిజన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం**
**సదస్సులో పలువురు వక్తలు**

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :–** అడవినే జీవిత ఆధారంగా చేసుకుని బ్రతుకుతున్న గిరిజనులను తీవ్రవాదుల పేరుతో అడవుల నుండి తరిమి వేసి ,అక్కడి ఖనిజాలను మల్టీనేషన్ నేషనల్ కంపెనీలకు అప్పగించే దోపిడి తగదని రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు అదే రాజ్యాంగం ప్రసాదించిన చట్టాలను పరిరక్షించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.

శుక్రవారం అంతర్జాతీయ గిరిజన దినోత్సవం పురస్కరించుకొని వీర నారీమణుల ఆశయ సాధన సమితి ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తొలుత జెండాను శ్రీనివాస్ నాయక్ ఆవిష్కరించగా , పూలే చౌక్ ప్రాంతంలో గిరిజన అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుండి పాత బస్టాండ్ మీదుగా పాత ఎల్ ఐ సి చుట్టి ,సదస్సు జరిగే ప్రాంతం హొటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్ వరకు గిరిజన లంబాడి సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిభంబించే దుస్తులతో కోమల బాయ్ నృత్యం , బాలు కోలాటం నడుమ భారీ ప్రదర్శన జరిగింది. సదస్సు లో మొదట గోర్‌లి సభ జాతీయ అధ్యక్షుడు జై సింగ్ రాథోడ్ ప్రసంగిస్తూ గిరిజనుల అభివృద్ధి , సంక్షేమం జీవన ప్రమాణాలను పెంపొందించేందుకుగాను రక్షణ కవచంగా నిలుస్తున్న రాజ్యాంగబద్ధ గిరిజన చట్టాలను నేడు కేంద్రంలోని పాలకులు తూట్లు పొడుస్తున్నారనీ ఆరోపించారు. అడవులలోని ఖనిజ సంపదను మల్టీ నేషనల్ కంపెనీలకు హస్తగతం చే సే కుట్రతో అడవులలో నివసించే గిరిజనులను తీవ్రవాదులు గా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. అన్ని గిరిజన , ఆదివాసి సంఘాలు సంఘటితంగా వీటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

అభ్యుదయ వాదుల ఐక్యవేదిక రాష్ట్ర కో కన్వీనర్ పటేలు వనజ మాట్లాడుతూ ప్రస్తుత కేంద్రంలోని పాలకులకు గిరిజనులు అంటే ఎంత ప్రేమ ఉన్నదో మణిపూర్ ఉదయం చాలు అన్నారు. గిరిజన మహిళల పట్ల మణిపూర్ లో ఎటువంటి అమానుష కృత్యాలు జరిపారో జగమంతా చూసిందన్నారు. గిరిజన అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా సంక్రమించిన రాజ్యాంగ బద్ధ చట్టాలను కలసి కట్టు గా పోరాడి పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యుదయ వాదుల ఐక్యవేదిక కన్వీనర్ గూడేల సాంబయ్య మాట్లాడుతూ గిరిజనులతో పాటు రాజ్యాంగబద్ధహక్కుల సాధనకు పరిరక్షణకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలతో కలిసి ఉద్యమాలు చేయాలని సూచించారు. వీరనారీమణులలి ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజిమా, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ కార్య దర్శి శ్రీ రాంబాబు లు మాట్లాడుతూ గిరిజన చట్టాల పరిరక్షణ కు , పాలకుల కుటిల రాజకీయాలను గిరిజన అమరవీరుల స్ఫూర్తితో అడ్డు కట్ట వేస్తామని పేర్కొన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు బద్రు నాయక్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు , వీరనారీమణుల ఆశయ సాధన సమితి సలహాదారులు పుల్లూరి నాగయ్య , సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , జిల్లా కార్యదర్శి స్పందన , ఉపాధ్యక్షురాలు జ్యోతి సహాయ కార్యదర్శి లలిత , నాయకులు జాన్ బీ,లక్ష్మీ, పార్వతి, నాగమణి, త్రివేణి, కాంచన ,రమణి ,ప్రమీల ,బుజ్జి, రమ ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు దేవుళ్ళ నాగేశ్వరావు , రావెళ్ళ వెంకట్, బో డా వీరన్న నాయక్, లక్ష్మణ్ ,నాగరాజు, ప్రభాకర్ రావు ,శ్రీను ,రవిచంద్ర చౌహన్ ,శోభన్ నాయక్, సాయి, కృష్ణా నాయక్, సతీష్ నాయక్, రవి రాథోడ్ ,రమేష్ నాయక్ లు పాల్గొనగా గాయకుడు ఫక్రుద్దీన్ బృందం గిరిజన గేయాలను ఆలపించారు.



## టిప్పర్ బైకు ఢీ పలువురికి తీవ్ర గాయాలు...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండలో టిప్పర్ –బైక్ ఢీ కొన్న ఘటనలో శుక్రవారం పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వంగూరు మండలం రంగాపూర్ తండాకు చెందిన భోజ్యానాయక్ దంపతులు కొండమల్లేపల్లి నుండి దేవరకొండ వస్తుండగా పాత పెట్రోల్ బంక్ సమీపంలో టిప్పర్ మలుపు తిరిగే క్రమంలో బైకును ఢీకొట్టి ఆగకుండా వెళ్ళిపోయింది. బైకుపైన ప్రయాణిస్తున్న భోజ్యా, పార్వతి, లతలకు తీవ్ర గాయాలవడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు.



## రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన తాసిల్దార్ కు సన్మానం



**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండల రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చొప్పదండికి నూతనంగా వచ్చిన తహసిల్దార్ నవీన్ కుమార్ ను శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ నాగరాజు త్రిపాల్ సింగ్ రేషన్ డీలర్స్ ప్రెసిడెంట్ చీపెల్లి గంగయ్య మహేష్ ని మల్లేశం మేకల రాము పోలె గట్టయ్య కొక్కుల రామ్మోహన్ విజయ్ చిలుక బాలయ్య సుజాత శ్రీరాములు శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## వనమహోత్సవ కార్యక్రమాన్ని సందర్శించిన డిపిఓ రఘువరన్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా వనమహోత్సవం కార్యక్రమాన్ని ముత్యంపేట గ్రామంలో శుక్రవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ సందర్శించారు.ప్రతి ఇల్లు,గ్రామం,స్వచ్ఛంగా పచ్చగా ఉండాలనిస్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలని,నర్సరీ లో మంచి మొక్కలు అందుబాటులో ఉన్నాయని,అవసరమైన మేర గ్రామంలో పచ్చదనం పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి వాణి,ఎంపీడీవో స్వాతి, ఎంపీఓ ప్రవీణ్,పంచాయతీ సెక్రెటరీ,అధికారులు,సిబ్బంది,అంగన్వాడీలు, ఆశాలు,ఫీల్డ్ అసిస్టెంట్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ను కోరిన పిఆర్ టియు ప్రతినిధి బృందం**




**అక్షరవిజేత, పాపన్నపేట**బదిలీల్లో మెదక్ జిల్లాకు చెందిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నరసింహ రెడ్డి దృష్టికి పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, మెదక్ జిల్లా పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర కృష్ణ ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర బాధ్యులు దుర్గయ్య, టేక్మాల్ మండల పిఆర్టియు అధ్యక్షులు అమీనుద్దీన్, రమేష్, షాదుల్లా, వినోద్, అరుణ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# భక్తుల సందడితో నాగదేవత ఆలయాలు



**అక్షర విజేత నిజాంసాగర్ ప్రతినిధి**కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలో ఆయా గ్రామాల్లో ఆడపడుచులు ఎంతో వైభవంగా నిర్వహించుకునే నాగుల పంచమి వేడుకలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం నుంచి మహిళలు పెద్ద ఎత్తున నాగదేవత ఆలయాలకు, పాముల పుట్టల వద్దకు చేరుకొని ఆ నాగదేవతను స్మరించుకుంటూ తమ కుటుంబాలను చల్లగా చూడాలి తల్లి అంటూ ప్రార్థిస్తూ పాలు పోసి, మంగళ హారతులు ఇచ్చి నాగదేవతను మనసారా కొల్చుకుంటున్నారు. శుక్రవారం నాగదేవత ఆలయాలు మహిళా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పుట్టలో పాలు, పేలాలు, మంగళ హారతులు నాగదేవతకు సమర్పించుతున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు

# ఎస్పీ ని కలిసిన పెబ్బేరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు

**అక్షర విజేత, పెబ్బేరు:**వనపర్తి జిల్లా నూతన ఎస్పీ గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న రావుల గిరిధర్ ని శు క్రవారం పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు యాదవ్ వారి ఛాంబర్లో కలిసి శాలవా,బుకేతో గౌరవంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి, రాంపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సహదేవుడు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# జగదంబ యాడి, సేవలాల్ మహారాజ్ విగ్రహం ప్రతిష్టాపన

**ముఖ్యఅతిథిగా నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్**

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం నాగారం గ్రామం తీగలకుంట తండాలో ఇవాళ బంజరుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ జగదాంబ యాడి మరియు సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు, మాట్లాడుతూ బంజారాల అక్క చెల్లెలు అందరిపై అమ్మవారి మరియు సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ , కొర్ర రాజు, వినోద్ నాయక్, కృష్ణ , రఘు రెడ్డి, హర్య, రమేష్, ఖండయ, రవి, కొర్ర రవి, శ్రీను, గ్రామ వాసులు తదితరులు పాల్గొన్నారు..!



# సిజిల్ డిలీట్ కేఫ్ ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా బిజెపి ఇంచార్జి అందేలా శ్రీరాములు యాదవ్**

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ పరిధిలోని ఎంవిఎస్ఆర్ కాలేజ్ దగ్గర ఈరోజు నూతనంగా నిర్మించిన సిజిల్ డిలైట్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, రిబ్బన్ కట్ చేసి కేఫ్ ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా శ్రీరాములు, యాజమాన్యానికి, శ్రీనివాస్ నాయక్,కి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి కార్పొరేటర్, ఫోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి , మాజీ బిజెపి అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి , రవికాంత్ గౌడ్, తోట అరేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, గడ్డం శ్రీకాంత్ రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్యాలలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా సోనియా గాంధీ గుడి వద్ద శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆదర్యంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఎగరవేసి,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నేరెళ్ల సతీష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు మ్యాక సాయి,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మారుతి,పట్టణ అధ్యక్షుడు కె.వినయ్,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కోరెపు వెంకటేష్, ల్మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి,నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి,దారం ఆది రెడ్డి,మ్యాక లక్ష్మన్,ప్రకాష్ రెడ్డి, వీరమల్లు గౌడ్,తాళ్ల హరినాథ్,ఇమామ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శనిగరం తిరుపతి,యువజన కాంగ్రెస్ నాయకులు నక్క అనిల్,రాజిరెడ్డి,సుదర్శన్, రామాంజనేయులు, కమలాకర్, అరుణ్,శ్రీనివాస్, భూంరాజ్,చందు సురేష్,బాబు,ఎర్రన్న,రాజు, పలువురు పాల్గొన్నారు.



# తుని నియోజకవర్గానికి ఎయిర్ స్ట్రిప్ సౌకర్యం.

**యనమల కు చంద్ర బాబు ' గిఫ్ట్ '**

**తీర ప్రాంతానికి మహర్దశ ఉపాధికి ప్రోత్సాహం.**

**అక్షర విజేత కోటనందూరు.** ఊహించని రీతిలో తుని నియోజకవర్గానికి గగన విహారం సౌకర్యం కల్పించే విధంగా రాష్ట్ర పెట్టుబడులు ,మౌలిక వసతుల సంస్థ ప్రతిపాదించింది. దీనిలో భాగంగా ' ఎయిర్ స్ట్రిప్ ' సౌకర్యం ఏర్పాటుకు బీజం పడింది.ఫలితంగా రవాణా సౌకర్యం సులభతరం అవుతుంది.ఎయిర్ స్ట్రిప్ అంటే చిన్న తరహా విమానాలు వ్యక్తులను,సామాగ్రిని అత్యసర సమయంలో సులభంగా మరొక ప్రాంతానికి తరలించడానికి ఎటువంటి నింగికి ఎగరటానికి అనువైన స్థలం. ఇందుకు కనీసం నాలుగు కిలోమీటర్లు పొడవు వున్న రహదారి అవసరం. దీనికి ఇరు వైపులా చుట్టూ పక్కల కొండలు,అటవీ ప్రాంతం ఉందరాదు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే విమానాశ్రయంలో వుండే వసతులు ఎయిర్ స్ట్రిప్ వున్న ప్రాంగణం లో వుండవు.ఇక్కడ ఎందుకంటే నాలుగు దశాబ్దాలు నుండి ప్రజా సేవ లో వున్న యనమల రామకృష్ణుడు కోస్టల్ కారిడార్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని తనకు లభించిన అధికార హోదాలో ప్రయత్నాలు చేస్తున్నారు.అదృష్టవశాత్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఇందులో భాగంగా కాకినాడ నుండి తుని మధ్య సముద్రతీర ప్రాంతం పుష్కలంగా వుంది.దీనికి సమీపంలో ఇప్పటికే పలు బల్క్ పరిశ్రమలు,షిప్ బ్రేకింగ్ యూనిట్స్,మందుల కంపెనీలు పనులు ప్రారంభం చేశాయి. వీటి యాజమాన్యాలకు , వీఐపీ ల రాకపోకలకు విశాఖ, రాజమండ్రి విమానాశ్రయాలు దిక్కు.తుని 100 కిలోమీటర్లు రోడ్డు మార్గంలో కేంద్రం అవుతుంది. ఫలితంగా ఎయిర్ క్రాఫ్ట్ లో వచ్చి వెళ్ళడానికి సులభమవుతుంది.

**తొండంగి కి ఛాన్స్**

ఎయిర్ స్ట్రిప్ ఏర్పాటుకు వేగంగా ఆడుగులు పడితే నియోజకవర్గం లో తొండంగి మండలానికి ఎక్కువ అవకాశం వుంటుంది. సముద్రతీరం దగ్గర కావడం, త్వరలో షిప్ బ్రేకింగ్ యూనిట్ , దివిస్,హెట్రో,డెక్కన్,అరబిందో వంటి భారీ పరిశ్రమల అత్యవసర పనులకు దగ్గరగా వుంటుంది. అంతే కాకుండా సరుకుల రవాణా కు ఆవసర మయిన కార్గో సర్వీస్ విమానాలకు కూడా ఎయిర్ స్ట్రిప్ అనుకూలంగా వుంటుంది.ఇటువంటి సౌకర్యం రాయలసీమ లో అనంతపురంలో వుండగా ఉత్తర కోస్తా జిల్లాల్లో లేక పోవడంతో తుని కి సిఎం చంద్ర బాబు ప్రాధాన్యత ఇచ్చారని చెప్పక తప్పదు.





**ఉపాధి అవకాశాలు...**

ఎయిర్ స్ట్రిప్ సౌకర్యం లభిస్తే ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయి.భారీ పరిశ్రమలకు అనుబంధంగా చిన్న తరహా పరిశ్రమలకు ఊపిరి లభిస్తుంది.సాంకేతికంగా శిక్షణ పొందిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు , ఆరోగ్య రంగంలో అత్యవసర సేవలు అందించే వారికి మార్గాలు మెరుగు అవుతాయి.

**యనమల కే ' క్రెడిట్ '**

సిఎం చంద్ర బాబుకి,యనమల మధ్య స్నేహ బంధం గుర్తుగా ఎయిర్ స్ట్రిప్ రూపు దిద్దుకుంది అని చెప్పక తప్పదు. పదవి లో లేకున్నా కుమార్తె దివ్యని ఎంఎల్ఏ చేసి పరోక్షంగా అభివృద్ధి మీద దృష్టి పెట్టిన రామకృష్ణుడు ఎయిర్ స్ట్రిప్ సాధన ద్వారా సాధకులు కాబోతున్నారు.వెనుకబడిన ఈ ప్రాంతం కొత్త పుంతలు దక్కే అవకాశం లభ్యతలో ఆయన లీలకమవుతారు. ఆర్థికంగా దీని ఏర్పాటులో పబ్లిక్ ప్రైవేట్ రంగం కీలకం అవుతుంది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఘనంగా అంబాయమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవం

**పూజలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైన మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్**



**అక్షర విజేత రాజేంద్రనగర్** ఘనంగా అంబాయమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవం వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. తెల్లవారుజామునఅంబాయమ్మ తల్లి అభిషేకము వేద పండితులు నడుమ నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో గణపతి హెూమం నిర్వహించారు. ఈ హెూమంలో స్థానిక వాసులైన పిట్టల లక్ష్మణ్ దంపతులు, రాజేంద్రనగర్ రిపోర్టర్ రవికుమార్ దంపతులు శివముదిరాజ్ దంపతులు వాసు గౌడ్ దంపతులు పాల్గొన్నారు. మొదటి వార్షికోత్సవ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా మణికొండ మున్సిపల్ చైర్ పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు తాజ్ భాయ్ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ,కుక్కల శ్రీనివాస్ పిట్టల వినయ్, సంత మౌని నాగార్జున నరేష్ విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు ఇరువురిని ఘనంగా సత్కరించి ప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానికులుగా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాఖాల సరస్సు సందర్శించిన వరంగల్ జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**అక్షర విజేత నర్సంపేట** మత్తడి పోస్తున్న సందర్భంగా.. కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగమ్మతల్లికి పసుపు కుంకుమ చెల్లించి కొబ్బరికాయ కొట్టి అనంతరం డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూపాఖాల ఆయకట్టు రైతులు సంవృద్ధిగా పంటలు పండి నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఖానాపూర్ మండలవ్యవసాయానికి ఆయువుపట్టు పాఖాల సరస్సు. ప్రపంచంలో అతిపెద్ద రెండవ మంచినీటి సరస్సు ప్రకృతి సోయగాల నడుమ పకృతి అందాలు పక్షుల కమనీయరాగాల తో అలరించే పచ్చని ప్రకృతితో ఆనందాన్ని వెదజల్లుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్ వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ వీరన్న కౌన్సిలర్ జుర్రు రాజు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు గుడిపూడి రాధాకృష్ణ, బూడిద ముఖేష్, ఈసం లక్ష్మీనారాయణ, నియోజవర్గ యువ మోర్చా ఇంచార్జ్ కుంకిస విగ్నేష్ గౌడ్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ కోమండ్ల సప్తగిరి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి నర్సంపేట పట్టణ మరియు మండల పార్టీ నాయకులు, యువమోర్చా నాయకులు వివిధ మోర్చానాయకులు పలువురు పాల్గొన్నారు.



# శివ పంచాక్షరీ జప యజ్ఞం ముస్తాబైన కంగ్టి సిద్దేశ్వర ఆలయం!

**అక్షరవిజేత,కంగ్టి :**సంగారెడ్డి జిల్లా కంగ్టిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం.. మినీ కాశీగా పేరొందిన కంగ్టి సిదేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం (ఆగస్ట్ 12) ఒక రోజు జరిగే శివ పంచాక్షరీ జప యజ్ఞం కార్యక్రమానికి ఘనంగా ముస్తాబైంది. ఈ ఉత్సాహంలో భాగంగా ఫసల్ వాది శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మహేశ్వర శర్మ సిద్ధాంతి గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకులు దారం సౌమ్య సంజయ్ కుమార్ తెలిపారు. శ్రావణ మాసంలో రెండో సోమవారం జరిగే శివ పంచాక్షరీ జప యజ్ఞం నిర్వహించటం కోసం ఇప్పటికే ప్రాంగణంలో జప యజ్ఞశాల సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించే శివ పంచాక్షరి జప యజ్ఞం వేడుకలకు ఇప్పటికే ఆలయం లోపల మామిడి, అరటి తోరణాలతో అలంకరణ చూడముచ్చటగా ఏర్పాటు చేశారు. జప యజ్ఞానికి శివ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని అంచనావేస్తున్నారు. అలాగే, వర్షాకాలం కావటంతో భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేలా ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున పందిళ్లను ఇప్పటికే సిద్ధం చేశారు. శివ పంచాక్షరి జప యజ్ఞం సోమవారం ఉదయం 10:08 గంటలకు ఉత్సవాలు ప్రారంభించి, వివిధ సంగీత రాగాలతో శివ పంచాక్షరి జపం , శివనామృతం , మహా హారతి , తీర్థప్రసాద వితరణ తదుపరి అన్న ప్రసాద వితరణ ఉండనున్నట్టు నిర్వాహకులు సౌమ్య సంజయ్ కుమార్ తెలిపారు. కావున భక్తులు అందరూ విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదలు స్వీకరించి ఆశీస్సులు పొందగలరాని ఆయన పేర్కొన్నారు.



# ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఆవిష్కరిద్దాం.

**దేశ భక్తిని చాటుదాం**

**-బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్.**



**అక్షర విజేత: చిగురుమామిడి** జాతి ఐక్యత, సమగ్రత పట్ల నిబద్ధతతో త కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలందరితో పాటు పార్టీ కార్యకర్తలు,ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా 'హర్ ఘర్ తిరంగ - తిరంగ యాత్ర'ను ఉత్సాహంగా జరుపుకోవాలని దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారనీ బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారుఈ సందర్భంగా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో హార్ గర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి పైడిపల్లి శ్రీనివాస్ మాట్లడుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రజలు 'హర్ ఘర్ తిరంగ అభియన్' ఎంతో ఉత్సాహంగా జరుపుకొంటున్నారు పేదలు, సంపన్నులు. చిన్న ఇల్లు, పెద్ద భవనం అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై ఆత్మగౌరవంతో త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తున్నారు. ఇంకా సెల్ఫీలు తీసుకొని, వాటిని సోషల్ మీడియాలో గర్వంగా పోస్ట్ చేస్తున్నారు. కాలనీలో కానీ, సొసైటీలో కానీ ఒక ఇంటిపై జాతీయ జెండాను ఎగరేస్తే, మరుక్షణమే ఇతర ఇళ్లపైనా జెండాలు ప్రత్యక్షమవుతున్నాయనీ. త్రివర్ణ పతాకం గొప్పతనాన్ని ఇనుమడింప చేయడానికి 'హర్ ఘర్ తిరంగ అభియన్' అనేది ప్రత్యేకమైన వేడుకగా మారిందన్నారు మన మండలంలోని ప్రజలు అందరు 14,15వ తేదీలలో ఇంటి పై జాతీయ జండా ఎగరవేసి దేశ భక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయడానికి హర్ గర్ తిరంగా మండల కోఆర్డినర్స్ గా కంది శంకర్ గ%శీ%ధే చిరంజీవి లను నియమించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,శక్తి కేంద్ర ఇంఛార్జి గందే చిరంజీవి,చట్ల నాగరాజు,గాజుల నరేందర్ రెడ్డి,బండి సందీప్,గంగు అనిల్,పసుల రాకేశ్,పశూపుల హరీష్, పోతుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు స్పందించిన కౌన్సిలర్

**అక్షర విజేత,పెబ్బేరు:**పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని నాల్గవ వార్డుకు సంబంధించి పలు సమస్యలు వార్డు ప్రజలు కౌన్సిలర్ సువర్ణ వెంకట్రాములు దృష్టికి తీసుకువెళ్లగా,అట్టి సమస్యలపై కౌన్సిలర్ తక్షణమే స్పందించి స్వచ్ఛదనం పచ్చదనం లో భాగంగా వారి సమస్యలలోని ప్రధానమైన డ్రైనేజీ,చెత్తాచెదారం,ఇంటి పరిసరాల పరిశుభ్రత పై వారు ప్రత్యేక దృష్టి పెట్టి శుక్రవారం మున్సిపాలిటీ సిబ్బందితో సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చు ని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉంచరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంకట్ రాములు,వార్డ్ ఇన్చార్జిలు రుక్మిణి, అనూష, కాలనీవాసులు గోపాల్ రెడ్డి,గోకారి,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# పాఖాల సరస్సు సందర్శించిన వరంగల్ జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**అక్షర విజేత నర్సంపేట/** మత్తడి పోస్తున్న సందర్భంగా.. కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగమ్మతల్లికి పసుపు కుంకుమ చెల్లించి కొబ్బరికాయ కొట్టి అనంతరం డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పాఖాల ఆయకట్టు రైతులు సంవృద్ధిగా పంటలు పండి నర్సంపేట నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఖానాపూర్ మండలవ్యవసాయానికి ఆయువుపట్టు పాఖాల సరస్సు. ప్రపంచంలో అతిపెద్ద రెండవ మంచినీటి సరస్సు ప్రకృతి సోయగాల నడుమ పకృతి అందాలు పక్షుల కమనీయరాగాల తో అలరించే పచ్చని ప్రకృతితో ఆనందాన్ని వెదజల్లుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ నర్సంపేట పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి బూడిద ముకేశ్, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు ఈసం లక్ష్మి నారాయణ,నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్ వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ వీరన్న కౌన్సిలర్ జుర్రు రాజు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు , నియోజవర్గ యువ మోర్చా ఇంచార్జ్ కుంకిస విగ్నేష్ గౌడ్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ కోమండ్ల సప్తగిరి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్, యువ మోర్చా మండల అధ్యక్షులు ఆముదాల రమేష్,బీజేపీ కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్, నర్సంపేట పట్టణ మరియు మండల పార్టీ నాయకులు, యువమోర్చా నాయకులు వివిధ మోర్చానాయకులు పలువురు పాల్గొన్నారు.



అక్షర విజేత

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ




**అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలోగురువారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కల పంపిణీ చేయడం జరిగింది.దామరకుంట గ్రామానికి చెందిన ఎండి. ఖలీల్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 15500 రూపాయలు చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పత్తి నర్సింలు, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు వనం ఆంజనేయులు యాదవ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్కల రాజు , ఓసి సెల్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,కార్యదర్శి పత్తి శంకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్తుమోటర్లు కాలిపోకుండా కెపాసిటర్లు అమర్చుకోవాలి.. ఏడిఈ అనురాధ



**అక్షర విజేత ఎర్రుపాలెం:**ఎర్రుపాలెం మండల పరిధిలోని మామునూరు సెక్షన్ పరిధిలోని తక్కెపాడు గ్రామంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పోలంబాట కార్యక్రమం ఏ డి ఈ ఎం. అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు పలు సూచనలు సలహాలు తెలియజేస్తూ వర్షాలు అనుకూలంగా కురుస్తున్నందున రైతులు పంటలు ఉధృతంగా సాగు చేస్తున్న తరుణంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవటం వలన ప్రాణాలకు ముప్పు వాటిల్లదని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఓవర్ లోడ్ తో కాలిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అదేవిధంగా రైతులు మోటర్లు వినియోగంలో పలుమార్లు మోటర్లు కాలిపోకుండా ముందు జాగ్రత్తగా కెపాసిటర్లు అమర్చుకోవాలని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో మదిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం.అనురాధ మామునూరు సెక్షన్ ఏఈ ఆర్ శ్రీనివాసరావు, వై రాజేష్,జె ఎల్ ఎమ్ తదితరు విద్యుత్ శాఖ సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు

# ఘనంగా నాగుల చవితి పూజలు.

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండలో శుక్రవారం రోజున నాగుల చవితి పురస్కరించుకుని నాగ పూజలు చేసి పుట్ట వద్ద పూజలు నిర్వహించారు. నాగ దోషాలు తొలగడంతో పాటు తొలి శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో నాగ పుట్టకు పూజలు నిర్వహించారు.



# వ్యవసాయ ఆధారిత అనుబంధ రంగాలపై రైతులు దృష్టి సారించాలి

**త్వరలో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తాం**

**ముదిమాణిక్యం లో ప్రజా పాలన**

**దరఖాస్తుల సమస్య ను పరిష్కారిస్తాం**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**అక్షర విజేత: చిగురుమామిడి** కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలోని ఇందుర్తి,ముదిమాణిక్య గ్రామలలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. రైతు వేదికలలో వ్యవసాయ అనుబంధ రంగాలలో పంటలు పండించి ఎలా ఆర్థికవృద్ధి చెందలో అధికారులతో కలిసి వివరించారు.ఈ సందర్భంగా ఇందుర్తి హై స్కూల్ చౌరస్తా నుండి రైతు వేదిక వరకు బైక్ పై ర్యాలీగా వెళ్ళారు.స్వచ్ఛధనం - పచ్చదనం లో భాగంగా మొక్కలు నాటారు.అనంతరం ఇందుర్తి రైతు వేదికలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రభుత్వ పథకాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే రైతులకు లక్ష రూపాయలు, లక్ష 50 వేల వరకు రుణమాఫీ పూర్తి చేసామని ఆగస్టు 15 నుండి 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందన్నారు.రుణమాఫీ రాని వారు వ్యవసాయ అధికారులకు వివరాలు ఇవ్వాలనీ తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ స్కీమ్స్ లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ రాని వారు మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆఫీస్ లో వివరాలు ఇవ్వాలనీ కోరారు.రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలకు పాడి పరిశ్రమ, పశు సంపద పై దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వ పథకాల పై మీకు అవసరమైన అప్లికేషన్లు ,లోన్లు తన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిబ్బంది రైతులకు సహకరిస్తారన్నారు .మహిళలకు స్త్రీ శక్తి పథకాలను ఉపయోగించుకొని మహిళా సాధికారత ఆర్థిక వృద్ధి సాధించాలన్నారు.వ్యవసాయం అనగానే వరి,మొక్కజొన్న , పత్తి పంటలు కాకుండా అధిక ఆదాయం వచ్చే పంటల పై దృష్టి సారించాలనీ అధికారులు సూచించారు. అందులో భాగంగా ఆయిల్ ఫాం సాగు ,డ్రాగన్ పంట ,కూరగాయలు , మామిడి,దానిమ్మ ,నిమ్మ , బత్తాయి ,జామ, కొబ్బరి,అరటి పంటల సాగు చేయవచ్చున్నారు. ఈ పండ్ల తోటల కోసం 40 శాతం సబ్సిడీ ఉంటుందని డ్రిప్ ఇరిగేషన్ లో ఎస్సి ,ఎస్టీ లకు 100 శాతం సబ్సిడీ అండగా,బీసీ లకు 90 శాతం ఉంటుందని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు.ఆయిల్ ఫాం సాగులో అంతర పంటల కోసం ఎకరాకు ప్రతి సంవత్సరానికి 4500 ప్రభుత్వం నుండి అందిస్తుందని ఈసాగు వల్ల మూడున్నర సంవత్సరాల పంట దిగుబడి ప్రారంభం అవుతుందని వెల్లడించారు. ప్రతి ఎకరాకు 57మొక్కలు అవసరమవుతాయని పూర్తిగా ప్రభుత్వమే మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇందులో అంతర్ పంటల సాగు కూడా చేయవచ్చని దీనికి చీడ పీడలు ఉండవని ,కోతుల బెడద ఉండదని అధికారులు



వివరించారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకి ఎకరాకు 64 వేల సబ్సిడీ ఉంటుందని అధికారులు తెలిపారు. దీని వల్ల పంట రావడం ప్రారంభం అయితే అధిక ఆదాయం సాధించవచ్చన్నారు.మల్బరీ కి ప్రభుత్వం మంచి ప్రోత్సాహం అందిస్తుందని తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు అర్జించవచ్చని అధికారులు తెలిపారు. ఒకసారి పంట రావడం ప్రారంభమైతే సంవత్సరానికి 7 పంటలు వస్తాయని ఇప్పటికే పంట సాగు చేస్తున్న రైతులు తెలిపారు. దీనికి కోతులు ,అడవి పందుల బెడద ఉండదన్నారు.

డైరీలో పి.ఎం.ఈ.జి.పి కింద లక్ష రూపాయల నుండి మొదలు 20 లక్షల వరకు యూనిట్స్ ఉంటాయని ఇందులో గేదెలు ,ఆవులు ఉంటాయని రైతులకు 35 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు కోళ్ళల్లో లేయర్లు ,బాయిలర్లు ఏదైనా పెట్టుకోవచ్చన్నారు.దీనికి కూడా సబ్సిడీ వర్తిస్తుందన్నారు.నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా 500 గొర్రెలు ,25 పొట్టేల్ల ఒక యూనిట్ గా కోటి రూపాయల వరకు ఉన్న దీనిలో 50 లక్షల వరకు సబ్సిడీ రాగ మిగిలిన దానిని బ్యాంకుల నుండి లోన్ ,కొంత మేర రైతు నుండి చెల్లించాల్సి ఉంటుందన్నారు.పశువుల పాక కోసం 100 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని సొసైటీ ల కింద ఉన్న చెరువుల్లో 100 శాతం సబ్సిడీ తో చేప పిల్లలు వేస్తుందని తెలిపారు. సొసైటీ సభ్యులకు 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు. చేపల చెరువుల కోసం రెండున్నర ఎకరాల భూమి ఉంటే ప్రభుత్వం ఏడున్నర లక్షల వరకు సబ్సిడి ఇస్తుందన్నారు

ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల భూములు లేవలింగ్ , బోర్లు ఎండిపోకుండా ఫాం పాండ్స్ నిర్మించుకోవచ్చన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే మలేరియా, డెంగ్యూ కేసులు రాకుండా నిల్వ నీరు లేకుండా చూడడం తో పాటు ఫీవర్ సర్వే లాంటివి చేస్తున్నామని వైద్యాధికారులు తెలిపారు. ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పలువురు తమ ప్రజాపాలన దరఖాస్తులు ఆన్లైన్ కాలేదని మంత్రి కి విన్నవించగా ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని త్వరలోనే దీనికి పరిష్కారం చేస్తామన్నారు ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్ ,ఆర్డీవో మహేష్ , మండల స్పెషల్ ఆఫీసర్ వెటర్నరీ ఎనిమల్ హజ్బెండరి డా. పి శ్రీనివాస్, ఎంపీడీవో ఎండి ఖాజా మోయినుద్దిన్ ఏవో రంజిత్ కుమార్ ఇతర అధికారులు , రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

**అక్షర విజేత ఖమ్మం:-**ఈరోజు సూపర్ స్టార్ మహేష్ సేన జిల్లా అధ్యక్షుడు దేవ భక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మహేష్ బాబు జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఆయన మండల కేంద్రాల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఖమ్మం నగరంలో సూపర్ స్టార్ కృష్ణ ఖమ్మం జిల్లా మరియు నగర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముందుగా పలు దేవాలయాల్లో మహేష్ బాబు పేరు మీద పూజలు చేసి బాబు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆ దేవుళ్లను వేడుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రక్తదాన కేంద్రం లో సుమారు 200 మంది యువకులు రక్తదానం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి గణేష్ గారు మరియు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గారు విచ్చేసి అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి మహేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దాసరి ఫౌండేషన్ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆశ్రమంలో ఉన్న వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపినారు. అనంతరం జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు దమయంతి మహిళలకు ఏర్పాటుచేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలు పంపడం జరిగింది ఆడపడుచుల సమక్షంలో మహేష్ బాబు జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది.



ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవాభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9 తారీకు నాకు పండుగ రోజు ఈరోజు కోసం మేమంతా ఎదురు చూస్తామని జిల్లా వ్యాప్తంగా అభిమానులు అందరు కూడా మహేష్ బాబు పుట్టినరోజుని పండుగ లాగా జరుపుకుంటూ ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవ కార్యక్రమాలు ఎన్నో చేయడం జరుగుతుందని దీనికి ప్రధానంగా మా ఘట్టమనేని కుటుంబమే కారణమని అన్నారు, మహేష్ బాబు ఇప్పటివరకు సుమారు 3500 మంది పిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్ చేయించినారు ..కానీ ఎక్కడ వారి దానగుణం చెప్పుకోవడం జరగలేదు వారు చేసే దాన ధర్మాల్లో మేము చేసేది చాలా చిన్నదే అయినప్పటికీ వారి బాటలో ప్రయాణిస్తూ ప్రతి సంవత్సరం ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే అనేక రకాల కార్యక్రమాలు జరుపుకుంటూ పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బాణాల లక్ష్మణ్ నగర అధ్యక్షులు మునగాల బాలు , జిల్లా ఉపాధ్యక్షులు చింతమల్ల గురుమూర్తి, నగర కన్వీనర్ నాగార్జునపు బ్రహ్మం సుధాకర్ , సత్తుపల్లి అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు , ఎన్ వెంకన్న వివి కృష్ణ పులిపాటి సంపత్, , ఇరుగు నవీన్ శివ నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# మహేష్ బాబు జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ....



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**సినీ హీరో మహేష్ బాబు జన్మదిన సందర్భంగా దేవరకొండ ప్రిన్స్ మహేష్ బాబు అభిమాన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధాశ్రమంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. సినిమాలో కాకుండా నిజ జీవితంలో కూడా చాలా మంది చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్ చేయించి వారి కుటుంబానికి హీరో అయ్యాడని అన్నారు. ఇదే విధంగా మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోటి, జ్ఞానేశ్వర్, వెంకన్న, ఇఫ్రాన్ తదితరులున్నారు.

# బిజేపీ లో నియామక పత్రాలు అందజేత



**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు ఆధ్వర్యంలో గురువన్నపేట గ్రామానికి చెందిన తడకపల్లి కనకయ్యను కొమురవెల్లి నూతన మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా లెనిన్ నగర్ గ్రామానికి చెందిన దాసరి బాబును మండల జాయింట్ సెక్రటరీగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుడి కుడి మల్లేశం మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య మండల ఉపాధ్యక్షులు వంగ శివారెడ్డి, జనగామ తిరుపతి గౌడ్ మద్దికుంట కరుణాకర్, సంస్థగత కార్యదర్శి పబ్బోజు రాజు చారి, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నరెడ్ల నరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఆకుల పాండు, మూటకోడూరు శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కర్బుజ కాయ మీద అద్భుత నాగు పంచమి చిత్రం

## చిత్రించి భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

**అక్షర విజేత గజ్వేల్ :**హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతనంగా కర్బుజ కాయ మీద శివలింగం, త్రిశూలం, నాగ దేవత చిత్రాలను అత్య అద్భుతంగా చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఉదయమే భక్తి శ్రద్దలతో గుడికి వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించు కుంటారు. శ్రావణమాసం అంతా కూడ భక్తులు భగవన్నామ స్మరణలో గడుపుతారన్నారు. గత సంవత్సరం అవాలతో చిత్రించానన్నాడు.



# గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

## గజ్వేల్ ఇన్స్పెక్టర్ బి. సైదా

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా గ్రామ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము బ్యాంకు అధికారులమని రుణమాఫీ వస్తుందని కరెంట్ బిల్లు కట్టాలని తదితర లింకులు పంపించి మోసం చేస్తారు. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి.విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి మహిళలకు వివరించారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, మరియు పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరెవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు పిల్లల




ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు ,మూఢనమ్మకాల పై మరియు మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబంలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు గురించి, ఈమధ్య జరుగుతున్న ఆత్మహత్యలు గురించి, మరియు వృద్ధులైన తల్లిదండ్రులను మంచి చూసుకోవాలి, అని అన్నారు. అనంతరం గ్రామ నాయకులు గజ్వేల్ సిఐ సైదా మొదటిసారిగా గ్రామానికి విచ్చేసి మంచి విషయాలను చెప్పి నందుకు శాలువతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు వివిధ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

**అక్షర విజేత సిద్ధిపేట**ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడంతో పాటు పరిసరాల పరిశుభ్రను ఒక సామాజిక బాధ్యతగా అలవర్చుకొవాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు.శుక్రవారం వర్గల్ మండలం కేంద్ర పరిధిలోని మహత్మ జ్యోతి రావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు డిగ్రి కళాశాలలో మైదానంలో స్వచ్ఛ దనం - పచ్చదనంలో భాగంగా 9వ తేది ఆఖరు రోజున మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా కళాశాల ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు కలెక్టర్కు అపూర్వ స్వాగతం పలికారు.ఆవరణలో గల మెడిసినల్ గార్డెన్ లో ఔషాదాలకు సంబందం గల మొక్కల గుర్చి విద్యార్థులు కలెక్టర్ కు క్షూణంగా వివరించినందుకు వారిని అభినందించారు.మైదానంలో కళశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫారెస్ట్, రెవెన్యూ అందరితో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాదు సంరక్షించాలని సూచించారు.కళాశాల లోపల పిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్ లను పరిశీలించారు. కళాశాలలో నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గోని జ్యోతి ప్రచోదన చెసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.తన చిన్నప్పుడు స్కూల్ జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు. ప్రతి ఒక్కరికి అన్ని సౌకర్యాలు లభించవు నేను నా చిన్నతనంలో రాత్రి వేళల్లో కరెంటు కోతలు బాగా ఉండేవి క్యాండిల్స్, లాంప్లు పెట్టుకుని నైట్ అంతా చదివాను. అప్పుడప్పుడు చాలా కష్టంగా ఉండేది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తెలిపిన విధంగా మనం ఎంచుకున్న మార్గం వెంట జంకు లేకుండా ముందుకు పోదాం అని ఎల్లప్పుడూ తెలుపుతు మా అమ్మ గారు నన్ను ఎంతో ప్రోత్సహించారన్నారు. మనం ఒక మార్గం ఎంచుకుంటే దానిపై డెడికేషన్, డిటర్మినేషన్, హార్డ్ వర్క్



వందకువంద శాతం పెట్టాలి. ఎక్కడా కాంప్రమైజ్ కావద్దు. ఉపాధ్యాయులు ఏదైనా విషయం బోధించినప్పుడు ఆ విషయం క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా రకరకాల డౌట్స్ రావాలి. ప్రతి ఒక్కరూ ఉన్నతమైన లక్షణాలను ఎంచుకుని దానిపై ప్రతిక్షణం కృషి చేసి ఆ లక్షణం చేరుకోవాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు.ఈ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం భాగంగా పారిశుద్ధ్యం సామాజిక బాధ్యత తో పాటు ప్రతి ఒక్కరు మీ పుట్టినరోజున మరియు మిగతా ప్రత్యేక దినాలలో మీ ఇంట్లో, పాఠశాలల్లో, పరిసర ప్రాంతాలలో ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే పచ్చదనంగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. అలాగే పరిసరాలన్నింటిని ఎల్లప్పుడూ పరీశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాదులు ప్రబలవు. ఈ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో వివిద శాఖల అధికారులు మరియు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. కానీ ఈ కార్యక్రమం అనేది ఇది ఒక నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు.అనంతరం పాఠశాలలోని పదవ తరగతిలో బాలికలకు ఫిజిక్స్ సంబంధించిన సబ్జెక్టు ను ఎలా నేర్చుకోవాలో కోన్ని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, వర్గల్ మండలం ప్రత్యేక అధికారి కవిత, తాసిల్దార్ బాలరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ వెంకటరెడ్డి సంతాప సభ

## టి యు డబ్ల్యు జే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి ఘన నివాళి.

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** దశాబ్ద కాలంగా జర్నలిస్టుగా పనిచేసిన ఏలేటి వెంకట్ రెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శుక్రవారం టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన జర్నలిస్ట్ వెంకటరెడ్డి సంతాప సభ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా వెంకటరెడ్డి టీజేఎఫ్ యూనియన్ లో క్రియాశీలకంగా పనిచేసి యూనియన్ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. జర్నలిస్ట్ వెంకటరెడ్డి సేవలు మరువలేనివన్నారు. ఇళ్ల స్థలాలు వచ్చే సమయంలో వెంకట్ రెడ్డి మృతి చెందటం బాధాకరమన్నారు. జర్నలిస్టు వెంకటరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థికసాయం, ఇతర సాయాలు అందించేందుకు తమవంతుగా కృషి చేస్తామన్నారు. వెంకట్ రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా



అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు విజేత, టీఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, జానీ పాషా, యలమందల జగదీష్, నరేందర్, ఈశ్వరి, భారతి, కొరకొప్పుల రాంబాబు, కరీష అశోక్, ఉత్కంఠం శ్రీనివాస్, జీవన్ రెడ్డి పానకాలరావు, రమేష్, వెంకటకృష్ణ, రోసిరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, సాయి, హుస్సేన్, వెంకటాద్రి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, యాదగిరి, కుమార్, రవి, వెంకటేష్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఎస్ డి ఎఫ్ పనులను పరిశీలించిన రవీంద్రరావు

**అక్షర విజేత నర్సంపేట** అశోక్ నగర్ గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధులతో చేపట్టిన కస్తూర్బా గాంధీ పాఠశాలలోని టాయిలెట్స్ మరియు అశోక్ నగర్ కోయ కుల సంఘం కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన నియోజకవర్గం కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావుఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ డి ఎఫ్ నిధులు అశోక్ నగర్ గ్రామానికి కేటాయించినందుకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే మిగిలిన పనులకు నిధులు మంజూరు ఎమ్మెల్యే తువార కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది జరుగుతున్న పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని ఏ ఈ గారిని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమలో ఏ ఈ పనితేజ్ రఘు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు ఈసం నర్సయ్య వజ్జ శ్రవణ్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్ది శ్రీనువాస్ అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకయ్య కర్ల రాజేందర్ పే%శీ%డ్లి రాజు బొంపెల్లి అనిల్ తదితరులుపాల్గొనరు



# దళిత మహిళ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డి ఐ ని విధుల నుండి తొలగించాలి.

### గ్యార మల్లేష్ అసెంబ్లీ అధ్యక్షులు

**అక్షర విజేత, ఎల్బీ.నగర్** బి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ఇచ్చిన ఆదేశాల మేరకు షాద్ నగర్ లో దళిత మహిళ సునీత పై థర్డ్ డిగ్రీ జరిపిన దాడికి నిరసనగా బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్వర్యంలో ఎల్బీనగర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన ర్యాలీ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ.. షాద్ నగర్ పట్టణంలో అట్టడుగు వర్గంగా ఉన్న ఒక దళిత సామాజిక వర్గపు మహిళా సునీత పై థర్డ్ డిగ్రీ దాడి అమానవీయం. సభ్యసమాజం సిగ్గుపడేలా వివస్త్రను చేసి భర్త, కొడుకు ఎదుట బట్టలు విప్పి లాగు తొడిగి వివస్త్రను చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని వెంటనే విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.ఇంత దారుణం జరిగినా ప్రభుత్వం స్పందించక పోవడం,అధికారి పై చర్యలు తీసుకోకపోవడం ఇది కుల, దొర దురాహంకారి తనానికి నిదర్శనం అని బాధ వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్ర%శీ% శేఖర్ మాట్లాడుతూ..75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఒక దళిత మహిళ పై పోలీస్ లాకప్ లో దాడి అనేది నిరంకుశ కుల వాదానికి నిదర్శనం అని కొనియాడారు. అగ్రవర్ణాల స్త్రీల పై దాడి జరిగితే ప్రభుత్వం అధికారులు ఇదే విధంగా స్పందిస్తారా..ప్రజాసంఘాలు ( ఎస్సీ ఎస్టీ ) ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇప్పటికీ నోరు విప్పక పోవడం సిగ్గు



చేటు.ఈ సంఘటన పై కనీసం ఉప ముఖ్యమంత్రి , స్పీకర్ స్పందించక పోవడం హేయమైన చర్య అని అన్నారు .ఈ విషయంలో సరైన న్యాయం చేయకపోతే వెంటనే డీజీపీ,దళిత ఎమ్మెల్యేల ఎంపీల ఇళ్ళను కార్యాలయం ను ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం,గుండెల ధర్మేందర్,రాష్ట్ర కార్యదర్శులు గ్యార జగన్ , దయాకరన్ మౌర్య , జిల్లా అధ్యక్షులు పానుగంటి ప్రవీణ్, జిల్లా ఇన్చార్జీ పల్లాటి రాములు, జిల్లా మహిళా కన్వీనర్ కంబాల పల్లి శాంత, మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, మచ్చ మహేందర్, పల్లాటి రాజు, మున్సిపాలిటీల అధ్యక్షులు బంగారిగల్ల మహేందర్, గట్టు నరసింహా, సోమయ్య, వద్దిగల్ల బాబు, పట్నం రమేష్ కురుమ, జంతుక సైదులు, చెక్క రంజిత్, నెమలి సత్యం, గ్యార మహేష్, చెరుకూరి శంకర్ నాయకులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

### ప్రజాసంఘాల నాయకులు బాల్ రెడ్డి, మండ్ల రాజు

**అక్షర విజేత,పెబ్బేరు:**జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లు అండ్ సంయుక్త కిసాన్ మోర్చ పిలుపుమేరకు సిఐటియు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పెబ్బేర్ మండల కేంద్రం సుభాష్ చంద్రబోస్ చౌరస్తా దగ్గర కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక,ప్రజావ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం అని ఆగస్టు 9న 1942లో ఈ దేశాన్ని వదిలి వెళ్ళండి అని తెల్లదొరలకు పిలిపిస్తే,నేడు నరేంద్ర మోడీ ఎర్ర తివాచీ పరిచి విదేశీ గుప్త కంపెనీలకు స్వాగతం పలుకుతున్నారని విమర్శించారు.కేంద్రములోని బిజెపి ప్రభుత్వము రైతు, కార్మిక,విధానాలను ప్రకటించాలన్నారు .కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన వెంటనే బిజెపి నాయకత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం తన నయా ఉదార వాద సంస్కరణలను దూకుడుగా కొనసాగించడానికి వందరోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అందుకే తమకు ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారని మోడీ ప్రభుత్వం చాటుకుంటుంది.లేబర్ కోడ్లను నోటిఫై చేయడం,భారతీయ న్యాయ సంహిత 2023 ను అమలు చేయడం, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ద్వారా పెద్ద కార్పొరేట్లకు ఆర్థిక వెసులుబాట్లు కల్పించే చర్యలు వేగవంతం చేసింది.సామాన్యులకు మాటలల్లో,సంపన్నులు ,కార్పొరేట్లకు మూటలు వడ్డించే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు.అత్యంత కీలకమైన వ్యవసాయ, పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.కానీ అన్ని రంగాల్లో కార్పొరేట్లకే పెద్ద పీట దక్కిందన్నారు .ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ లో భాగంగా సింగరేణి 61 బ్లాక్ లను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది.మన ఓట్లతో తెలంగాణ నుండి పార్లమెంటుకు వెళ్లిన కిషన్ రెడ్డి బొగ్గు బ్లాక్ ల మంత్రిగా ఉండి తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలోని శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ ను వేలం పాట పాడటం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు.దేశంలోని అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలని,కనీస పెన్షన్ పదివేలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిలు. అర్ఎన్ రమేష్,సూర్యవంశం రాము,జిల్లా నాయకులు,ఊశన్న, మన్యం, హమాలీ అధ్యక్షులు ఆంజనేయులు వెంకటేష్ పాల్గొన్నారు



# సమస్యలకు స్పందించిన కౌన్సిలర్

**అక్షర విజేత,పెబ్బేరు:**పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని నాల్గవ వార్డుకు సంబంధించి పలు సమస్యలు వార్డు ప్రజలు కౌన్సిలర్ సువర్ణ వెంకట్రాములు దృష్టికి తీసుకువెళ్లగా,అట్టి సమస్యలపై కౌన్సిలర్ తక్షణమే స్పందించి స్వచ్ఛదనం పచ్చదనం లో భాగంగా వారి సమస్యలలోని ప్రధానమైన డ్రైనేజీ,చెత్తాచెదారం,ఇంటి పరిసరాల పరిశుభ్రత పై వారు ప్రత్యేక దృష్టి పెట్టి శుక్రవారం మున్సిపాలిటీ సిబ్బందితో సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చు ని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉంచరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెంకట్ రాములు,వార్డ్ ఇన్చార్జిలు రుక్మిణి, అనూష, కాలనీవాసులు గోపాల్ రెడ్డి,గోకారి,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# చింతమడక లో స్వచ్ఛదనం - పచ్చదనం



**అక్షర విజేత సిద్దిపేట**తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 5 వరోజు కార్యక్రమమైన "వనమహోత్సవం" కార్యక్రమం సిద్దిపేట రూరర్ మండలం చింతమడక గ్రామపంచాయితీ పరిధి లోని మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణా వెనకబడిన తరగతుల కళాశాల సంక్షేము బాలికల పాఠశాల యందు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ లోకల్బరీస్ గరిమా అగర్వాల్ పాల్గొని ముచ్చటిస్తూ మొక్కలు నాటి బాలికలతో/ స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం, వ్యక్తిపత, పరిసరాల పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవల్సిన చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధరి ఈ ఎం.పి.డి.ఓ. మురళీధరశర్మ, తహసిల్దార్ ఈ హరికిరణ్ , ఎం.పి.ఈ.శ్రీనివాసరావు. ఆరోస్యనాఖ, ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్ బాజ్జీ, మెడికల్ ఆఫీసర్, శ్రీ బాపురెడ్డి, సిహెచ్ ఓ, ఖాకీర్ హుస్సేన్, పాండురంగా బారి, చక్రధర్, రాజేందర్, పంచాయితీ కార్యదర్శి – సురేష్, ఏ పీ ఓ, శ్రీనివాస్ పాల్గన్నారు.

# ఎంపీ డీకే అరుణమ్మను సన్మానించిన.హర్యానా గవర్నర్



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**మహబూబ్ నగర్ ఎంపీగా ఎన్నికైన డీకేఅరుణమ్మ కు అభినందనలు తెలిపారు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ. ఢిల్లీలో ఎంపి అరుణమ్మ, తెలంగాణ బిజెపి ఎంపీలు రఘునందన్ రావు, విశ్వేశ్వర్ రెడ్డి, నగేష్ లతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దత్తాత్రేయ మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# టి పి సి సి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన చిన్ని నాగరాజు

**అక్షర విజేత గద్వాల్ టౌన్** జోగులాంబ గద్వాల జిల్లా చేనేత సహాయ సంచాలకులు గోవిందయ్య ని వారి ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హాయంలో గద్వాల మాజీ జెడ్పీ చైర్పర్సన్ సరితమ్మ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ సహకారంతో గద్వాల జిల్లా చేనేత సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మీ వంతు సహకారం మాకు అందించాలని ఎడి ని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ సంబారి శ్రీమన్నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ వీరన్న తదితరులు పాల్గొనడం జరిగింది



# కృషి పట్టుదల అంకితభావం ఉంటేనే ఇలాంటి విజయాలు సాధ్యం



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-ఒకే సంవత్సరంలో ఆరు ఉద్యోగాలు సాధించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సర్దార్ సింగ్ కూతురు నికితను శుక్రవారం కొమురంభీం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అభినందించారు ఎస్పీ మాట్లాడుతూ గురుకుల విద్యాలయాలకు సంబంధించి టి. జి. టి, పి. జి. టి, జూనియర్ లెక్చరర్ డిగ్రీ లెక్చరర్ టీజీపీఎస్సీ నిర్వహించిన జూనియర్ కాలేజ్ లెక్చరర్ గ్రూప్-4 పరీక్షలలో ఉద్యోగం సంపాదించడం అభినందనీయమని అన్నారు

# కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తుండగా బండి సంధ్య అనే రోగి మృతి



**ఆసుపత్రి సీజ్**

అక్షర విజేత, (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తుండగా బండి సంధ్య అనే రోగి మృతి చెందాడన్న ఫిర్యాదుపై విచారణ నివేదిక ఆధారంగా శివ హాస్పిటల్, రాఘవేంద్ర నగర్, నాచారం, డాక్టర్ టి.రఘునాథ్ స్వామి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తన బృందంతో కలిసి ప్రైవేట్ ఆరోగ్య సౌకర్యాన్ని పరిశీలించారు. ప్రజారోగ్యాన్ని పరిగణనలోకి తీసుకోవడం కనుగొన్న వాటి ఆధారంగా శివ హాస్పిటల్ వైద్య చికిత్సలు ప్రత్యేకతలను (పీడియాట్రిక్స్, సర్జరీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్, 2డి ఎకో, ఎక్స్-రే, క్లినికల్ పాథాలజీ ల్యాబ్, మూత్రపిండ శస్త్రచికిత్సలు టీకా సేవలు వంటివి) ప్రచారం చేస్తోంది. వారి సిబ్బంది, అలాగే సి ఈ ఎ చట్టం ప్రకారం తీవ్రమైన నియంత్రణ ఉల్లంఘనలు మరియు కార్యాచరణ లోపాల కోసం, మిస్ శివ హాస్పిటల్, రాఘవేంద్ర నగర్, నాచారం, శుక్రవారం రోజున "సీజ్ చేయబడింది " డాక్టర్ సత్యవతి, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, కీసర డివిజన్‌బీ డాక్టర్ జి. వినోద్, వైద్యాధికారి, యుపి హెచ్ సి మల్లాపూర్ శ్రీనివాస్ సీఈఏ విభాగం పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి పూజలు.

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండలో శుక్రవారం రోజున నాగుల చవితి పురస్కరించుకుని నాగ పూజలు చేసి పుట్ట వద్ద పూజలు నిర్వహించారు. నాగ దోషాలు తొలగడంతో పాటు తొలి శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు అధిక సంఖ్యలో నాగ పుట్టకు పూజలు నిర్వహించారు.

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో పలు కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్ నగర్ కాలనీలో సుమారు కోటి 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న సైడ్ కాలువ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుకుంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టామని అన్నారు. చాతకొండ బీట్ లో స్వచ్ఛతనం-పచ్చదనం ముగింపులో భాగంగా వన మహోత్సవ మంత్రి కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి మాట్లాడుతూ వన మహోత్సవ లక్ష్యాలని అందరూ సాధించాలని తెలిపారు. కొత్తగా పోడు వ్యవసాయం ఎవరు చేపట్టరాదని చేపట్టిన యెడల చర్యలు తప్పవని తెలిపారు. పోడు వ్యవసాయం చేసే రైతులకు అటవీ శాఖ అధికారులు జామాయిల్ పెంపకం తదితర పంటలపై అవగాహన కల్పించాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు పోడు వ్యవసాయం నిర్వహిస్తున్న గిరిజనులతో స్నేహభావంగా ఉండాలని అన్నారు. గత సంవత్సరం గిరిజనుల దాడిలో మరణించిన శ్రీనివాస్ రేంజర్ కుటుంబ సభ్యులకు 500 గజాల ఇంటి స్థలం పట్టాని రెవెన్యూ మంత్రిగా త్వరలో అందజేస్తామని తెలిపారు. పాల్వంచ మండలంలో సుమారు 50 లక్షల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును ప్రారంభించారు. ఈ టెన్నిస్ కోర్టులో 70 నుంచి 80 మంది నిత్యం శిక్షణ పొందేలా రూపొందించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులతో కలసి టెన్నిస్ ఆడారు. ఖేలో ఇండియాలో భాగంగా ఆర్చరీ శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. క్రీడాకారులతో మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణంలోమొక్కను నాటారు.జిల్లా ఐ డి ఓ సి కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ( మెప్మా) ద్వారా గ్రూప్ యాక్టివిటీ కింద ఓం సాయిరాం మహిళా సంఘం, వినాయక పేద ప్రాంత సమాఖ్య భరతమాత పట్టణ సమాఖ్య కొత్తగూడెం మున్సిపాలిటీ వారు 6 లక్షల రూపాయల బ్యాంకు రుణ సహాయంతో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయాలు అందించి వివిద ఆదాయాబివృద్ధి కార్యక్రమం చేపట్టుటకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. మహిళా సాదికారతను సాధించుటకు రాబోయే 5 సంవత్సరాలలో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం పనిలో శిక్షణ ప్యాకింగ్ మరియు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్స్ ను నెలకొల్పడం మిని ఇండస్ట్రీయల్ పార్క్, వడ్డీ రుణాలు, లోన్స్, యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయుట ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అక్క చెల్లెమ్మలందరు ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. కొత్తగూడెంలో మొత్తం 5 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మొదటి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ రకాల ఆహార పదార్ధాలతో క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మహిళా శక్తి క్యాంటీన్‌లలో ఆహారం అమ్మ చేతి వంటలా ఉండాలన్నారు. నాణ్యతకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యా చందన, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి,జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, మెప్మా డీఎంసీ రాజేష్, మహిళా సంఘ సభ్యులు, క్రీడాకారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా "పీర్జాదిగూడ కమాన్- పర్వతాపూర్" రోడ్డు విస్తరణ పనులు

**శంకుస్థాపన చేసి 20 నెలలు**

**గడిచిన పట్టించుకోని గత ప్రభుత్వం**

**కాంగ్రెస్ పాలనలో పీర్జాదిగూడను ఆదర్శంగా అభివృద్ధి చేస్తాం**

**రోడ్డు విస్తరణకు సహకరించిన అధికారులకు,నాయకులకు,ప్రజలకు కృతజ్ఞతలు**

**పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తుంగతుర్తి రవి**



అక్షర విజేత, (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పీర్జాదిగూడ కమాన్ పర్వతాపూర్ ప్రధాన రహదారి నాలుగు లైన్ల విస్తరణ పనులకు 28 కోట్ల నిధులతో శంకుస్థాపన చేసిన గత పాలకుల పూర్తి నిర్లక్ష్యం కారణంగా సుమారు 2 సంవత్సరాలు కావస్తున్న ఎక్కడి గొంగడి అక్కడే అన్న చందంగా పనులు ముందుకు సాగక ప్రజలు అనేక ప్రమాదాలకు గురి అవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి చొరవతో అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో, నాయకుల,ప్రజల సహకారంతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమై శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం తుంగతుర్తి రవి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలనలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో అనేక అవినీతి అక్రమాలు, జరిగాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన అద్భుతంగా కొనసాగుతుందని అందుకు నిదర్శనంగా నేడు పీర్జాదిగూడ పర్వతాపూర్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం అయ్యాయని,అతి త్వరలో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తుంగతుర్తి రవి అన్నారు.రానున్న రోజుల్లో పీర్జాదిగూడ కార్పొరేషన్ రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధిలో సహకరిస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.

# మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్...



అక్షర విజేత, నారాయణఖేడ్:నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నారాయణఖేడ్ మున్సిపాలిటీని ఆయన సందర్శించారన్నారు. కాగా ఆగస్టు 15 ను పురస్కరించుకొని ముందుగానే మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేసినట్లు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కమిషనర్ జగ్జీవన్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వివేకానంద్, రాజేష్ చౌహన్, నర్సింలు, మాజీద్, నాయకులు రామకృష్ణ, హన్మడ్లు తదితరులు ఉన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# మేడ్చల్ లో స్వచ్ఛ దనం - పచ్ఛ దనం

**వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలు నాటి మొక్కల సంరక్షణ చేయాలి : కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**



**అక్షర విజేత, (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్ఛ దనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో గల సెయింట్ ప్యాట్రీక్స్ హై స్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, విద్యార్థులతో కలిసి హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమం, వన మహోత్సవ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని, మొక్కలు నాటడం వల్ల సమాజానికి చాలా ఉపయోగమని, విద్యార్థులు విధిగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల మన పరిసరాలు పచ్ఛధనంతో నిండి ఉంటాయని, అదే విధంగా మన పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం కృషి చేయాలని, మన చుట్టు ప్రక్కన పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని స్వచ్ఛ ధనంతో ఉంచుకోవాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాట్రిక్స్ హై స్కూల్ చైర్మన్ సుబ్బా రామయ్య రెడ్డి, సెయింట్ ప్యాట్రీక్స్ హై స్కూల్ కరెస్పాండెంట్ స్వామిదాస్, సెయింట్ ప్యాట్రీక్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజలింగం యాదవ్, 23వ వార్డ్ ఆఫీసర్ పవన్ కుమార్, ఆర్పి అనిత, విద్యార్థిని, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వము భూములను పరిరక్షించుకొనుటకు, భూముల సర్వేను నిర్వహించాలి



**అక్షర విజేత, (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సర్కార్ ప్రతినిధి) :** జిల్లాలోని ప్రభుత్వము భూములను పరిరక్షించుకొనుటకు, భూముల సర్వేను పైలెట్ ప్రాజెక్టు క్రింద నిర్వహించి, కెఎంఎల్ మ్యాప్ (గూగుల్) లో పొందపరచాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో జిల్లాలోని భూముల సర్వే పై అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనల మేరకు ఖచ్చితమైన ప్రమాణాలతో జిల్లాలోని నిషేధిత భూములు, రక్షణ శాఖ, అటవీశాఖ, సీలింగ్ భూములు, అసైన్డ్ భూములు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన భూములను సర్వే చేసి, ఎలాంటి పొరపాటు లేకుండా పక్కాగా సర్వే నిర్వహించి, ఆ భూముల వివరాలను సాంకేతికంగా కిహోల్ మార్కప్ లాంగ్వేజ్ (కె ఎం ఎల్) మ్యాప్ (గూగుల్) లో త్వరితగతిన పొందపరచాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ లో భాగంగా లేవట్ల రెగ్యులరైజేషన్ బిల్డింగ్ పర్మిషన్ టి జి ఐపాస్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికి కె ఎం ఎల్ మ్యాప్ లో సూచించబడిన భూముల వివరముల ప్రకారము అనుమతులు ఇచ్చుటకు సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ భూముల వివరముల ను మండల స్థాయి, రెవెన్యూ డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలలో శాశ్వత రికార్డుల గా సిద్ధం చేసి భద్రపరచాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రక్షణ శాఖ, అటవీశాఖ భూములకు సంబంధించి సరిహద్దులను గుర్తించాలని తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీవోలు, తాసిల్దారులు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# చలో బిచ్కుంద

**మాదిగ ఉప కులాలు కలిసి రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య**



**అక్షర విజేత నిజాంసాగర్**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల హాలో మాదిగ చలో బిచ్కుంద మండల కేంద్రము లో మాదిగ మాదిగ ఉప కులాలు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ నెల -11-8-2024 -నాడు అనగా ఆదివారం ఉదయం 10:30 గంటల కు బిచ్కుంద మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లో అందరూ కలిసి పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అసెంబ్లీలో గళం ఎత్తిన మాట్లాడినారు అదేవిధంగా విజయోత్స బహిరంగ సభ కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పాల్గొంటారని మన జాతి ముద్దుబిడ్డలు ఉప కులాలు అందరూ ప్రతి కుటుంబం నుంచి చిన్న పెద్ద ప్రతి ఒక్కరు వచ్చి పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని ఈ యొక్క సభను విజయవంతం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాములు మాదిగ ఉపసర్పంచ్ వీరేశం మాదిగ మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి మాదిగ పీట్ల%శీ% మండల అధ్యక్షులు మైపాల్ మాదిగ పెద్ద కొడప్గ గల్ మండల అధ్యక్షులు రవీందర్ మాదిగ మద్నూరు మండల అధ్యక్షులు శంకర్ మాదిగ బాలాజీ విశ్వనాథ్ జైపాల్ రవీందర్

# యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి శివకాంత్ పటేల్



**అక్షర విజేత,నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ లో గాల జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ స్వగృహం లో నారాయణఖేడ్ నియోజికవర్గం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి శివకాంత్ పటేల్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కాట్ చేసి యూత్ కాంగ్రెస్ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా శివకాంత్ పటేల్ గారు మాట్లాడుతూ భారత దేశానికీ స్వాతంత్ర కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, భారత దేశం అభివృద్ధి పాదం లో నడవడానికి కృషి ఎన్నో ప్రాజెక్టులు, ఎన్నో పరిశ్రమక్క రంగాలను తెచ్చి భారతదేశానికి అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ తోడ్పడిందని తెలిపారు ఈ కార్యక్రమం లో, సంగమేష్ పటేల్,నగేష్ చారి,పండరి చారి,ప్రశాంత్, సంగమేష్,సోఫి,నౌమన్,సాయి చరణ్, సాయి దిగ్వాల్,ఫరూక్, కాలేద్, వరుణ్ తదితరులు కలరు

# తాసిల్దార్ ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**అక్షరవిజేత,చొప్పదండి:**చొప్పదండి నూతన తహసీల్దార్ గా నవీన్ కుమార్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తాసిల్దార్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగన్న, మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, నాయకులు మావురపు రాములు, నిజానపురం చందు, పెద్ది రాజేందర్, సత్తు శ్రీనివాస్, నల్లాల అఖిల్, ప్రేమ్ కుమార్, జహంగీర్, పాలూరి ప్రసాద్, కళ్యానపు శ్రీనివాస్, అనుమల్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వీణాధరి పాఠశాలలో లో ఎన్నికల విధానంపై అవగాహన



**అక్షర విజేత,చొప్పదండి:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఆవశ్యకతను మరియు ఎన్నికల ప్రక్రియను తెలియజేసేందుకు చొప్పదండి మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నమూనా పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల్లో హెడ్ బాయ్ గా పొన్నాల సాయి శ్రీహర్ష, హెడ్ గర్ల్ గా ఈదులకంటి సాత్విక లను విద్యార్థులు ఎన్నుకున్నారు. తదనంతరం విద్యార్థులచే ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే ఓటు విలువపై అవగాహన కల్పించడానికి పాఠశాలలో నమూనా పోలింగ్ నిర్వహించామని అన్నారు. అంతేకాకుండా, ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, కావున ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకొని సరియైన నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయునితో పాటు, ఉపాధ్యాయులుగా ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, దివ్య, సరిత, కవిత, సౌమ్య, అనూష, తేజ, సువర్ణ, లక్ష్మీ మాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలోగురువారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కల పంపిణీ చేయడం జరిగింది.దామరకుంట గ్రామానికి చెందిన ఎండి. ఖలీల్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 15500 రూపాయలు చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పత్తి నర్సింలు, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు వనం ఆంజనేయులు యాదవ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్కల రాజు , ఓసి సెల్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,కార్యదర్శి పత్తి శంకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

### కోదాడలో విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం.



**అక్షరవిజేత కోదాడ** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రాంత ప్రజలు సుదూర నగరాలకు వెళ్లకుండా కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తేస్తున్న కోదాడ ప్రాంత వైద్యులను అభినందించారు. ఆపద సమయంలో వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వైద్యులను సూచించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల,పిసిసి డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు,డాక్టర్ సుబ్బారావు,రామారావు, మహబూబ్ జానీ,నల్లపాటి.శ్రీను పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్థులకు అవగాహన

**అక్షర విజేత : మహబూబాద్ ప్రతినిధి** జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య పర్యవేక్షణలో మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ఏకాశీల ఏంజెల్స్ స్కూల్స్ లో మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్, షీ టీమ్స్ ఎస్.ఐ సునందా,సిబ్బందితో కలిసి నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్,గుడంబ,గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా సీఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు. సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల




సహాయహకారులు ఉంటాయని అన్నారు.వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

# ఘాట్ కేసర్ లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

**అక్షర విజేత, (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని శుక్రవారం నాడు చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యతిథిగా తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేస్ యాదవ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ డబ్ల్యు ఎస్ సర్కిల్ నుండి విజ్ఞాన్ కాలేజీ సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి వేమన నగర్ చేరుకొని చెట్లు నాటడం జరిగింది .అనంతరం తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని వాటినీ సంరక్షించే బాధ్యత మనపై ఉందని చెట్లు పెరగడం వల్ల ప్రకృతిలో మనకు ఆక్సిజన్ ఉచితంగా లభిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం ప్రోగ్రాంను అందరూ భాగస్వాములై విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసానీ యాదగిరి యాదవ్, ఘట్ కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్2వ వార్డు కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి మహిపాల్



గౌడ్, 3వ కార్డు కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ శశికళ దేవేందర్ ముదిరాజ్, 11 వ వార్డు కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, ఘట్ కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ సర్పంచ్ మేడ బోయిన వెంకటేష్ ముదిరాజ్, సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి,ఉపాధ్యక్షులు రఫీయుద్దీన్, మైనారిటీ అధ్యక్షులు ఫరూక్ భాయ్, సీనియర్ నాయకులు కె.నర్సింగ్ రావ్, అక్తర్ భాయ్, మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖయ్యూమ్ భాయ్, నాయకులు ఎన్.మల్లేష్ యాదవ్, సారా శ్రీనివాస్ గౌడ్, శివరాత్రి సురేష్, ఫాయిమ్, మేనేజర్, వార్డు ఆఫీసర్లు, ఎస్ హెచ్ జి నెంబర్ , వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండిలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది రాజేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగన్న, మార్కెట్ డైరెక్టర్లు ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, నాయకులు మావురపు రాములు, నిజానపురం చందు, సత్తు శ్రీనివాస్, నల్లాల అఖిల్, జహంగీర్, రాజన్నల తిరుపతి, కనకయ్య, పాలూరి ప్రసాద్, కళ్యానపు శ్రీనివాస్, బత్తిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

**అక్షర విజేత గద్వాల్ టౌన్** కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో ఎంపీడీవోలు, ఎంపీఓ లు, ఈ - పంచాయతీ ఆపరేటర్లకు గ్రామపంచాయతీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను రూపొందించడం పట్ల ఎన్నికలు నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో రూపొందించిన ఓటరు జాబితా ఆధారంగా గ్రామపంచాయతీ ఓటర్ లిస్టు తయారు చేయడం జరుగుతుందని, ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ టి - పోల్ లో గ్రామపంచాయతీ ఓటర్ జాబితా నుండి వార్డుల వారిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికలు విధులు నిర్వహించనున్న ప్రతి ఒక్కరు ఎలెక్షన్ పనులను నిబద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చేసేందుకు పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని, ఎట్టి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా టి పుల్లో ఓటర్ లిస్ట్ మెర్జింగ్ జాగ్రత్తగా చేయాలనీ, నిర్లక్ష్యం వహిస్తే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్, శిక్షణ అధికారి రమేష్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓ లు, ఈ - పంచాయతీ ఆపరేటర్ లు పాల్గొన్నారు...



# న్యాయవాదుల పై దాడి చేసిన పోలీస్ అధికారులను సస్పెండ్ చెయ్యాలి

### సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్

**అక్షర విజేత నర్సంపేట** జనగాం పోలీస్ స్టేషన్లో ఒక కేసు విషయం లో మాట్లాడటానికి వెళ్ళిన అమృత రావు మరియు కవిత న్యాయవాద దంపతుల పై దాడి చేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.న్యాయవాదుల పై దాడి నీ నిరసిస్తూ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు రెండు రోజుల బందు లో బాగంగా ఈ రోజు కోర్టు విధులు బహిష్కరిస్తూ నిరసన కార్యక్రమం తెలియ జేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పింగళి మదవ రావు,తండ సారంగపాణి,తొగరు నర్సింహారెడ్డి,ఆర్ లక్ష్మీ నారాయణ,మోటురి రవి,అంబటి రాజు కుమార్,కొంగరి రాజు,కంసానీ అశోక్,బొడ్డుపెల్లి అజయ్,పొనుగోటి అజయ్,పందుగ శ్రీనివాస్ తదితర న్యాయవాదులు పాల్గోని నిరసన తెలియజేశారు.



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# తొగర్రాయి మరకత మహాలక్ష్మి దేవాలయం లో కుంకుమ పూజ

**అక్షరవిజేత కోదాడ** కోదాడ నియోజకవర్గంలోని తొగరాయి గ్రామంలో ఉన్న శ్రీ మరకత శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఈరోజు ఉదయం నుండి అమ్మవారికి పంచామృత రుద్రాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు పుల్లేశ్వర శర్మ అమ్మవారికి మహిళా భక్తుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ, 16వ తారీకు రెండవ శుక్రవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా అమ్మవారికి పంచామృత రుద్రాభిషేకం, ఉదయం 10 గంటలకు వరలక్ష్మి వ్రతలు సామూహికంగా జరుపబడుతుందని తెలియజేశారు. అదేవిధంగా రాత్రి 7 గంటలకు అమ్మవారికి సహస్ర పుష్పార్చన మల్లెపూల తోటి, రాత్రి 8 గంటలకు అమ్మవారికి పంచ హారతులు, తధానంతరం తీర్థప్రసాదాలు వితరణ కలదని తెలియజేశారు. ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, నాలుగవ శుక్రవారం అభిషేకం, శ్రీ చక్ర అర్చన, సామూహిక లలిత సహస్రనామ%శీ%, కుంకుమార్చన, సాయంత్రం నవవిధ హారతులు వివిధ కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ వాళ్ళు ప్రార్థిస్తున్నారు.



# ఎమ్మెల్యే కి వినతి పత్రం అందించిన అంగన్వాడీ టీచర్స్

**అక్షర విజేత గద్వాల్ టౌన్** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అంగన్వాడీ టీచర్స్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నిలిమర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. హెల్పర్స్ టీచర్స్ లకు వేకెంట్ 8 సంవత్సరం ఇబ్బంది పడుతున్నాము కావున త్వరగా ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. రెండు యాప్స్నుచేయకపోవడంతో ఇబ్బందిగా ఉన్నది రెండు కలిపి ఒక యాప్ గా ఏర్పాటు చేయాలని కోరారు. అంగన్వాడి సెంటర్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే ఉండే విధంగా పని భారం తగ్గించాలని కోరారు. బి ఎల్ ఓ డిపార్ట్మెంట్లో తీసివేయాలి పని భారం ఎక్కువగా ఉన్నది. అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు యూనిఫాంలో ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని కోరారు. బి ఎల్ ఓ డబ్బులు ఇంతవరకు తీయలేదు వెంటనే ఇప్పించగలరని. అంగన్వాడి భవనాలకు మౌలిక సదుపాయాలను కల్పించాలి అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో నూతన అంగన్వాడి భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారూ ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఇందిరమ్మ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన రైతులందరి రుణాలు మాఫీ చేస్తాం

**రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలి**
**గత ప్రభుత్వంలో రైతుబంధు పేరిట నిధులు దుర్వినియోగం**
**పంట పండించే రైతుకే రైతు భరోసానిధులు**
**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల. నాగేశ్వరరావు**
**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**అక్షరవిజేత కోదాడ**రైతులు వరి పంట కంటే ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలు పండించడానికి మొగ్గు చూపాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల. నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తో కలిసి రైతులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా,వరి పంటకు బోనస్ ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించి రైతుల నుండి సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు భరోసా నిధులు నిజంగా పంట పండించే రైతుకు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని గత ప్రభుత్వం చేసిన తప్పులు తమ ప్రభుత్వం చేయదన్నారు. ఇంకా నాలుగు జిల్లాల్లో రైతుల నుండి అభిప్రాయాల సేకరణ జరుగుతుందని ఆ వెంటనే రైతులందరికీ ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామన్నారు. మూడో విడత రుణమాఫీ నిధులు ఆగస్టు 15న విడుదల చేస్తామని ఇంకా అర్హత కలిగి రుణమాఫీ కానీ రైతుల జాబితాను సేకరించి తప్పులను సరిచేసి 15 తర్వాత అందరి రుణాలు మాఫీ చేస్తామని తెలిపారు. ఈ సీజన్ నుంచే సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామన్నారు. అదేవిధంగా రైతులు అధిక మోతాదులో యూరియా,పురుగు మందుల వాడకం తగ్గించాలన్నారు. పామాయిల్ తోట సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి 55వేల రూపాయలు సబ్సిడీని అందజేస్తున్నామని రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి,ఎర్నేని బాబు,ఆర్డీవో సూర్యనారాయణ,వ్యవసాయ అధికారి రజిని,ఇర్ల. సీతారాం రెడ్డి,బచ్చు. అశోక్,ముస్తఫా,బాగ్దాద్, శేషు,శమి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు ఉత్తమ సేవా అవార్డు గ్రహీత జిల్లా వెంకటేశం

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట బ్యూరో సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలంకు చెందినటువంటి జిల్లా వెంకటేశంకు త్యాగరామ గానసభ చిక్కడపల్లి ఎస్ఎల్పి ప్రజా సేవ మేము సైతం చారిటబుల్ ట్రస్ట్ లక్ష్మీ ప్రసన్న కళాకార్, సేవారత్న పురస్కారంలో ముఖ్య అతినిధులుగా ఐవిఎఫ్ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల చేతుల మీద తీసుకోవడం చాలా సంతోషకరమైన అన్నారు లక్ష్మి ప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో తీసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు లక్ష్మీ ప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ వారు మాట్లాడుతూ జిల్లా వెంకటేశం పలు సేవా కార్యక్రమంలో పాల్గొని మాతోటి పాలుపంచుకున్నటువంటి జర్నలిస్ట్ అయినటువంటి వెంకటేశంకి ఉత్తమ జర్నలిస్టు అవార్డు ఇవ్వడము మాకు ఎంతో సంతోషకరమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రజాయుద్ధనౌక గాయకుడు ఏపూరి సోమన్న ఐవిఎఫ్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ భక్తి రత్న అవార్డు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ప్రముఖ గాయని లక్ష్మీ ప్రసన్న కటకం శ్రీనివాస్ సినీ నిర్మాత సోమ శ్రీధర్ గుప్తా గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల వెంకటేష్ గౌడ్ తదితర కళాకారులు నాట్య బృందం కళాకారులు గాయని గాయకులు అవార్డు గ్రహీత పెద్దలు ఇట్టి కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు సిద్దిపేట జిల్లా ఐవిఎఫ్ యువజన అధ్యక్షుడు ఎన్ని సంతోష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.




# ప్రమాదవశాత్తూ బావిలో పడి యువకుడు మృతి

**అక్షర విజేత ముదిగొండ :-**మండల పరిధిలోని ముత్తారంలో గ్రామానికి చెందిన మామిడి సాయి (22) అనే యువకుడు ప్రమాదశాత్తు బావిలో పడి మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలుఅలుముకున్నాయి. గురువారం సాయి వాళ్ళ పొలంలో వరి నాటు వేస్తుండటంతో నారుకట్టలు మోయటానికి వెళ్లిపని అనంతరం పక్కనే ఉన్న వాగులో కాళ్లు కడుక్కోవటానికి వెళ్లగా వాగులో ఒకసారిగా కాలు జారీ పడటంతో వాగులో కలిసి బావి కూడా ఉండటంతో సాయికి ఈత రాకపోవడంతో పూర్తిగా మునిగిపోయాడు. సంఘటన స్థలంలో ఉన్న స్థానికులు గమనించి వెంటనే వాగులో దూకి సాయిని బయటికి తీయగా అంతలోని ఊపిరాడక మృతి చెందాడు. చేతి కొచ్చిన కొడుకు సాయి రోజు అంత కళ్ళు ముందే తిరిగి ఒక్కసారిగా అకస్మాత్తుగా మృతి చెందటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు.



# ముదిగొండ ఇన్చార్జి విద్యాశాఖాధికారి గా శ్యాంసన్ బాధ్యతలు




**అక్షర విజేత ముదిగొండ:-** ముదిగొండ మండల విద్యాశాఖ ఇంచార్జి అధికారిగా శ్యామ్సన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్చార్జి ఎంఈఓ గా పనిచేసిన బి.వి.రామాచారి సెలవు పై యూఎస్ఏ వెళ్లిపోవడంతో ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న సామ్సన్ కు బాధ్యతలు అప్పగించారు. ఈ ప్రధానోపాధ్యాయుడు ప్రస్తుతం కొణిజర్ల చింతకాని మండలాల ఇన్చార్జిఎం యుగా కూడా కొనసాగుతున్నా రు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

# లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**ఆసిఫాబాద్ జిల్లా కాగజ్



నగర్ పట్టణం కాపు వాడలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. నాగుల పంచమి సందర్భంగా మహిళలందరూ పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసాకర్యం కలగకుండా జాగ్రత్తలు చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు చేపించిన స్వచ్ఛంద సేవకుడు

**అక్షర విజేత, నారాయణఖేడ్:** కల్హేర్ మండలంలోని తన స్వగ్రామం మార్డి గ్రామం నుండి కల్హేర్ మండల కేంద్రం



వరకు గల రోడ్డు మోకాలి లోతు గుంతలమయం అయి అటుగా ప్రయాణిస్తున్న పలు గ్రామాల ప్రజల ప్రయాణ అవస్థను చూసి తన సొంత నిధులతో వెట్ మిక్స్ ను వేసి గుతలను పూడ్చిన గుఱ్ఱపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బస్వరాజు పాటిల్,కుమ్మరి శ్రీను,గుఱ్ఱపు జ్ఞానేశ్వర్,గుఱ్ఱపు శ్రీను,గుఱ్ఱపు నర్సింలు,కుమ్మరి భూమయ్య,చింతల రాజు,గైని కుమార్,బంజ ఈరప్ప,తదితరులు పాల్గొన్నారు.

## లింబుగూడలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లా వాంకిడి మండలం లింబుగూడ గ్రామంలో గ్రామస్థులు శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసీ జెండా ఆవిష్కరించి జల్ జంగల్ జమిన్ కోసం పోరాటం చేసి అమరులైన కుంమ్రం భీము కుంమ్రం సూరు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు జోహార్లు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ దేవరావు కోలాం సంఘం జిల్లా అధ్యక్షులు జల్పాతరావు ఆత్రం రాము ధర్మ భీంరావ్ రాజారాం జైతు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## రెండోరోజు



## న్యాయవాదుల నిరసన...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**జనగాంలో అకారణంగా న్యాయవాది అమృత రావు ఆయన భార్యపై పోలీసుల దాడిని నిరసిస్తూ రెండవ రోజు శుక్రవారం దేవరకొండ కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ. న్యాయవృత్తిలో పని చేస్తున్న న్యాయవాదులకు రక్షణ కరువైందని అకారణంగా పోలీసులు దాడి చేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# దుద్దెడ గ్రామాన్ని సందర్శించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్

**అక్షర విజేత సిద్దిపేట**రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందితరచుగా దుద్దెడ గ్రామం వద్ద పెద్ద పెద్ద వాహనాలు అదుపుతప్పి బోల్తా పడుతున్నందున స్పీడ్ తగ్గించడానికి రోడ్ స్టాపర్ మరియు రోడ్ సేఫ్టీ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం.సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు స్టాపర్స్ మరియు సిగ్నల్స్ బోర్డ్స్ ను ను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. స్టేట్ హైవే అయినందున వాహనదారులు కూడా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మరియు గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు.యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి



తయారు చేయవద్దని సూచించారు.రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని గ్రామంలో సామరస్య వాతావరణం గురించి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# ఘనంగా అంతర్జాతీయ గిరిజన దినోత్సవం

**అక్షర విజేత, నారాయణఖేడ్:** ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి లి ఆధ్వర్యంలో బంజారా సేవాలాల్ సాంగ్ రాష్ట్ర అధ్యక్షులు లిరమేష్ చౌహాన్ మరియు ప్రకాష్ లక్ష్మణ్ నర్సింగ్ తదితర నాయకుల సమక్షంలో ఇట్టి గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా రమేష్ చౌహాన్ మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తుందని మరియు విద్యా ఉపాధి వైద్య రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తామని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనేక సందర్భాల్లో తెలియపరిచినరని గుర్తు చేస్తూ గిరిజనులందరూ ఐక్యమత్యంగా ఉండి తమ ప్రాంత అభివృద్ధికి రాజకీయ నాయకులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు తెలియపరుస్తూ గిరిజనులను కూడా ప్రపంచంలో ఐక్యరాజ్యసమితి గుర్తించిన రోజును గిరిజనులందరూ ఘనంగా జరుపుకోవాలని సూచించారు. గిరిజనులందరూ తమ యొక్క విద్యార్థులను ఉన్నతమైన చదువులు చదివించాలని ప్రభుత్వాలు వారికి ఉన్నత విద్య కోసం 20 లక్షల రూపాయల వరకు బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తుందని విదేశాలలో ఉన్నత విద్యను బోధించి మన నారాయణఖేడ్ ప్రాంతానికి వారు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భంగా తెలియ చేసారు.



# లేబర్ కోడుల రద్దుకు క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో పోరాటం

**ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**

**కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**దేశంలో కార్పొరేట్లకు వ్యాపారస్తులకు బడపారిశ్రామికవేత్తలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడుల రద్దుకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటం సాగిద్దామని ఏఐటియుసి జిల్లా ప్రధాన బోగే ఉపేందర్ పిలుపునిచ్చారు శుక్రవారం రోజున ఆసిఫాబాద్ లోని అంబెద్కర్ చౌక్ అంబేద్కర్ విగ్రహం ముందు ఏఐటీయుసి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఏఐటీయూతో పాటు కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈరోజు నిరసన తెలియజేయడం జరుగుతుందని అన్నారు.దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు ఎన్నో పోరాటాలు,త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తయారు చేశారని 4 లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు




పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కోడులను తెచ్చిందన్నారు రోజుకు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచనున్నార అన్నారు కార్మికులకు పోరాటం చేసే హక్కు ఉండదన్నారు ఎన్నికల సమయంలో నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగం ఇస్తానని చెప్పి ,ఉన్న ఉద్యోగాలు అన్నింటిని కార్పొరేట్లకు అనుకూలంగా మార్చారని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక కర్షక వ్యతిరేక బడ్జెట్ను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు,సంవత్సర కాలం పాటు రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేసిన రైతులపై కంటే కార్పొరేట్ శక్తుల మీదే మోడీకి ప్రేమ ఎక్కువ ఉందని అన్నారు కనీస మద్దతు ధర ప్రకటించకపోగా ఉన్న సంక్షేమ పథకాలన్నీ తొలగించినారని,ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం పేరు చెప్పి ఒక సంవత్సర కాలంలో సుమారుగా 60 కోట్ల రూపాయలను రిలయన్స్ కంపెనీకి అప్పజెప్పారని మండిపడ్డారు, దేశ అత్యంత న్యాయస్థానం తీరు ప్రకారం దేశంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్,థర్డ్ పార్టీ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి దివాకర్ జిల్లా ఉపాధ్యక్షులు పిడుగు శంకర్ కార్మికులు సుధాకర్ సత్తయ్య దివాకర్ నారాయణ శంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# షాద్ నగర్ లో దళిత మహిళ సునీత పై జరిగిన దాడి కి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వమే పూర్తి గా బాధ్యత వహించాలి...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం పేరుతో దళిత మహిళపై అమానుషంగా దాడి చేసిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి ని సర్వీస్ నుండి తొలగించాలి. రిమూవ్ ఫర్ సర్వీస్ కేవలం సస్పెండ్ చేసి అటాచ్ చేస్తే కుదరదు.ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి.ఆయన పై మర్డర్ కేసు నమోదు చేయాలి.బాధిత దళిత మహిళ కు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి. ఈ నాలుగు డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇవి అమలయ్యేంత వరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమం ఉవ్వెత్తున పోరాటం చేస్తుందనీ హెచ్చరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో వాతావరణ సమతుల్యాన్ని కాపాడుదాం

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ప్రతి పల్లెలో పచ్చదనం స్వచ్ఛదనం ఆవిష్కృతం ఐనప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ బీట్ పరిధిలోని రేగళ్ల రోడ్డులో అటవీశాఖ ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ ఆవరణలో శుక్రవారం జరిగిన వన మహోత్సవం పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి అయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం కూనంనేని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'పచ్చదనం-స్వచ్ఛదనం' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలన్నారు. పచ్చదనం స్వచ్ఛదనంపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహల కల్పించినప్పుడే ఫలితాలు లభిస్తాయని వాతావరణ సమతుల్యాన్ని కాపాడుతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారాలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలకు శాశ్వత పరిస్కార దిశగా అడుగులు...

సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్ నగర్-ప్రగతి నగరులో ముర్రేడు వాగును కలుపుతూ రూ.1.50కోట్ల పంచాయతీ రాజ్ ద్వారా ఏంఆర్ఆర్ ఎఫ్డిఆర్ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి కూనంనేని శంకుస్థాపన చేశారరు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు బస్తీల్లో పక్క రహదారులు డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక
దృష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. ప్రగతినగర్ అశోక్ నగర్లో నిర్మించనున్న డ్రైనేజి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా ప్రతియేటా వర్షాకాలంలో కాలనీ ముంపుకుగురై ప్రజలు ఇబ్బందులు పరిస్థితి ఉండేదన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మాజీ జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, స్థానికులు జర్పుల మురళి, సత్యనారాయణాచారి, నర్సింహా, పిల్లలమర్రి మురళి, సాదిక్, చెలమల సత్యం, రంగనాధ్ తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి జలం..పాకాలలకు వరం.

**అరకోర వర్షాలైనా మత్తడి దుంకిన పాకాల. పెద్ది సంకల్పంతో పాకాలకు జలకళ**

**అక్షర విజేత నర్సంపేట/**పాకాల మత్తడి దుంకింది..చాలా సంతోషం.సమైక్య పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్ట్ లపై వివక్ష జరిగింది.. ఆ వివక్షను చెరిపేస్తూ పదేండ్ల లో చరిత్రను తిరగరాశింది తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ పాలన..
సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత పెద్దదైనది పాకాల సరస్సు.. నాడు జిల్లాలోని చెరువులన్నీ మత్తళ్ళు దుంకినాక పాకాల చెరువు మత్తడి పోసేది ఇది గత చరిత్ర. పాకాల మత్తడి దుంకిందంటే మొత్తం చెరువులన్నీ నిండి నట్టు కాలం మంచిగ ఐనట్టు లెక్క.కానీ నేడు ఆ చరిత్రను తిరగరాస్తూ అరకోర వర్షాలకు మత్తడి దుంకింది పాకాల సరస్సు జిల్లాలో సగంకూడా నిండని చెరువులు,ఐనా నిండింది పాకాల సరస్సు.
ఇది ఎలా సాద్యమైంది. ఒక్కసారి రైతాంగం ఆలోచించాలి- నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఒక సంకల్పంతో నేను రామప్ప - పాకాల ద్వారా గోదావరీ జలాలను పాకాలకు తెస్తే ఈ చరిత్ర ఆవిష్కృతమైంది.ఎండాకాలంలో గోదావరీ నీళ్ళతో పాకాలని నింపడంతో నిల్వ ఉన్న నీరు, అడపా దడపా వర్షాలు పడ్డా పాకాల మత్తడి దుంకేలా చేశింది.. నూతన చరిత్రకు నాంది పలికాము.- ఇది రైతుల పట్ల మాకు ఉన్న నిబద్ధత, ఎండాకాలంలో మత్తల్లు దూకించిన ఘనత మాది.. కాలంతో పోటీపడి, ఎన్నో అడ్డంకులు దాటుకుని, ప్రాజెక్ట్ నిర్మించి గోదారమ్మను పాకాలకు మల్లించి వర్షాలు లేకున్నా నిండుకుండలా పాకాలను తీర్చిదిద్దిన చరిత్ర మాది..



# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న డిసిసి జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి.

**అక్షర విజేత, నారాయణఖేడ్:**నారాయణఖేడ్ పట్టణంలోని స్థానిక శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో



యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల్లో సందర్భంగా డిసిసి జనరల్ సెక్రెటరీ పట్టోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ భారతదేశ అభివృద్ధి కోసం ఎనలేని సేవలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు దీపక్ రెడ్డి. గిరిధర్ చౌహన్ ,షారుఖాన్. కిషన్ నాయక్. ఆకాశరావు. పవన్. నవీన్ రెడ్డి. ఆరిఫ్ . పాండు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ ముదిరాజ్. మోహన్ రెడ్డి. యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,

**అక్షరవిజేత:-భూర్గంపహాడ్,**బూర్గంపహాడ్ వేదికగా జెండా



ఆవిష్కరణ-భారీ బైక్ ర్యాలీ, వైద్యశాలలో రోగులకు బ్రెడ్-పండ్లు పంపిణీ, స్వచ్ఛదనం-పచ్చదనం" సందర్భంగా మొక్కలు నాటిన యువజన శ్రేణులుబూర్గంపహాడ్:-జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా,యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ యడమకంటి సుధాకర్ రెడ్డి మరియు నిమ్మల హరీష్ యాదవ్ వారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ మందా నాగరాజు%డ%భజన సతీష్ కుమార్ గార్ల సహకారంతో జెండా ఆవిష్కరణచేసి కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పదనాన్ని యువజన విభాగం ఔన్నత్యాన్ని ఈ సందర్భంగా చాటిచెప్పారు,ఈ కార్యక్రమంలో,మండల యువజన కాంగ్రెస్ శ్రేణులు...స్థానిక యువకులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటిన అడిషనల్ డీసీపీ యస్.మల్లారెడ్డి

**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, మరియు పోలీస్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి యస్. మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు సిద్దిపేట కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మొక్కలు నాటాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని తెలిపారు నేటి మొక్కలే రేపటి వృక్షాలని పర్యావరణ పరిరక్షణ గురించి పుట్టినరోజులు తదితర కార్యక్రమాలలో మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. స్వచ్ఛమైన గాలి భావితరాల వారికి అందించడానికి మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పడడానికి మొక్కలు బాగా సహకరిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, శ్రీధర్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఆర్ఎస్ఐ వెంకటరమణ, మరియు పోలీస్ అధికారులు, సిద్దిపేట కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావన.



అక్షర విజేత నేలకొండపల్లి ఇందిరమ్మ రాజ్యం లో మేమంతా ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొటున్నాం.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతో పాటు,అభివృద్ధి సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తున్నాం... తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న పరిపాలన జరుగుతుంది...ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే ఏం చేయలేదని ప్రదాన ప్రతిపక్షం ఇంగిత జ్ఞానం లేకుండా విమర్శిస్తున్నారు..ప్రతిపక్షం వారు 10 సంవత్సరాలు చేసిన తప్పులు కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తు న్నారు..ప్రభుత్వం ఏర్పడిన నెలలోనే ప్రభుత్వంని దించు తాం అన్నారు...వారి పక్కన ఉన్న శాసనసభ్యులే ప్రతిపక్ష హెూదా లేకుండా చేస్తామని ఇందిరమ్మ రాజ్యం లోకి వస్తున్నారు..ప్రజలు బుద్ధి చెప్పిన కూడా ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు..రాబోయే రోజుల్లో కూడా ప్రజల అండదండలు ఇలాగే ఉండాలి అన్నారు.

## శ్రీ చిత్ర క్రియేషన్స్ ప్రారంభించిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరి కృష్ణ



అక్షర విజేత సిద్దిపేటశుక్రవారం రోజు సిద్దిపేట లో హెూసింగ్ బోర్డు దగ్గర నూతనంగా ఏర్పటు చేసిన శ్రీ చిత్ర క్రియేషన్స్ వెబ్ డిజైనింగ్ ను ప్రోపేరిటర్ చింతల నరేష్ ఆహ్వానం మేరకు సిద్దిపేట కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభహెూత్సవం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో పూజల హరి కృష్ణ మాట్లాడుతూ వినియోగ దారులకు మంచి సేవలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని కోరారు. ఈ చిత్ర క్రియేషన్స్ భవిష్యత్ లో మంచి అభివృద్ధి చందాలని ఆ దేవున్ని కోరారు. ఈ కార్యక్రమం లో శ్రీ చిత్ర క్రియేషన్స్ ప్రొపెరిటర్ చింతల నరేష్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలీముద్దీన్. మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముద్దం లక్ష్మి.పూజల గోపి కృష్ణ. తప్పట శంకర్.మంద పాండు. . కొంగ సాంబమూర్తి.కొత్త మహిపాల్ రెడ్డి చిన్న అంజిరెడ్డి. రాజి రెడ్డి.వనజ రాజేష్.వంశీ. జనార్దన్ రెడ్డి. ప్రతాప్.తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా నాగుల పంచమి

అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేటలోని గాడిచర్లపల్లి సంతాన నాగదేవత ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. నాగుల పంచమి పండగ కార్యక్రమంలో భక్తులు పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. పట్టణంతోపాటు చుట్టుపక్క గ్రామాల నుంచి ఉదయం నుంచి భక్తులు తరలివచ్చి క్యూ లైన్ లో నిలబడి అమ్మవారిని దర్శించుకుని భక్తి పారవశ్యం చెందుతున్నారు. భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



## న్యాయవాదుల పై దాడి చేసిన పోలీస్ అధికారులను సస్పెండ్ చెయ్యాలి.

### సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్

అక్షర విజేత నర్సంపేట/జనగాం పోలీస్ స్టేషన్లో ఒక కేసు విషయం లో మాట్లాడటానికి వెళ్ళిన అమృత రావు మరియు కవిత న్యాయవాద దంపతుల పై దాడి చేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ గారు డిమాండ్ చేశారు.న్యాయవాదుల పై దాడి నీ నిరసిస్తూ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు రెండు రోజుల బందు లో బాగంగా ఈ రోజు కోర్టు విధులు బహిష్కరిస్తూ నిరసన కార్యక్రమం తెలియ జేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పింగళి మదవ రావు,తండ సారంగపాణి,తొగరు నర్సింహారెడ్డి,ఆర్ లక్ష్మీ నారాయణ,మోటురి రవి,అంబటి రాజు కుమార్,కొంగరి రాజు,కంసానీ అశోక్,బొడ్డుపేల్లి అజయ్,పొనుగోటి అజయ్,పండుగ శ్రీనివాస్ తదితర న్యాయవాదులు పాల్గోని నిరసన తెలియజేశారు.



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వానం అందజేసిన రాం సాగర్ గ్రామ యాదవ కుల పేద్దలు

అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రాంసాగర్ గ్రామ శ్రీ చైతన్య యాదవ కమిటీ హాల్ ప్రారంభోత్సవ పత్రిక ను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆహ్వాన పత్రిక నూ వారి చేతుల మీదుగా ప్రారంభం చారు. అనంతరం ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. వారితోపాటు బీర్ల శంకర్ కు రాంసాగర్ యాదవ సంఘం కమిటీ ఆహ్వానించడం జరిగింది. ముందుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను చైతన్య యాదవ కుల సంఘ పెద్దలు గొంగడితో సన్మానం చేసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ను రాంసాగర్ గ్రామంలో జరిగే బిసి కమిటీ హాల్ ఆగస్టు 16 2024 శుక్రవారం రోజున ప్రారంభోత్సవానికి కార్యక్రమానికి తప్పక వస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు, బీర్ల శంకరన్నకు కృతజ్ఞతలు తెలిపిన రాంసాగర్ గ్రామ యాదవ కుల పెద్ద లు. ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దమనుషులు గంగుల మల్లయ్య, దాసరి వెంకటయ్య, గంగుల ఐలయ్య, గువ్వల రాజయ్య, దువ్వల మల్లేష్, గంగుల కనకయ్య, తిప్పారం కనకయ్య రాజాపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్

అక్షర విజేత నర్సంపేట/జాతీయ యువజన కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ ఈ సందర్భంగా వేముల ఇంద్రదేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడ్తున్న ప్రభుత్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులదే అని అర్హులైన ప్రతీ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందేలా యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని తెలుపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల్ల నరేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, ములుకల మనీష్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, దుగ్గొండి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరికే ప్రవీణ్, ఖానాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, చెన్నారావుపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్, బానోతు రమేష్, కిసరి అజయ్, మైదం రాకేష్, వనపర్తి శోభన్ కుమార్, పల్స ప్రశాంత్, మంద విజయ్, మేడం కుమార్, దేశి సాయిపటేల్, ఫయాజ్, కూస కర్ణాకర్ రెడ్డి, సాయితేజ, కొత్తగట్టు ప్రశాంత్, బొల్లం హరీష్, చెడిపాక వినోద్, నజీర్, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.



## నర్సింగాపురం గ్రామంలో అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు నిర్మాణం చేపట్టాలి

### నేషనల్ హైవే రోడ్డుకు కూతవేటు దూరంలో ఉన్న గ్రామం

అక్షర విజేత నర్సంపేట నర్సంపేట మండలం ఇటికలపల్లి గ్రామ శివారు నర్సింగాపురం గ్రామంలో పి వై ఎల్ ఆధ్వర్యంలో నేషనల్ హైవే నుండి మేడపల్లి వెళ్లే రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు లింగదారి శంకర్ మాట్లాడుతూగత సంవత్సరం జూన్ నెలలో నేషనల్ హైవే నుండి నర్సింగాపురం మీదుగా మేడపల్లి వెళ్లే రహదారి 2 కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారన్నారు. అయితే నరసింగాపురం గ్రామంలో 200 మీటర్ల మేరకు రోడ్డును వదిలేయడం జరిగిందన్నారు . గత సంవత్సరం వర్షాకాలం నుండి ఇప్పటివరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టలేదన్నారు. నిర్మాణం చేయకపోవడంతో రోడ్డు గుంతలు ఏర్పడి టూవీలర్లు మీద వెళ్లే వాళ్లు జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు గొర్రె రాజు, భర్తీపాక మధు, నూకలమర్రి మహేందర్, లావుద్య బాలాజీ ,గుర్రాల శంకర్ ,గొర్రె బిక్షపతి గొర్రె మహేందర్ జాలిగం సాయికిరణ్, గొర్రె గణేష్ ,నేరెళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# స్వచ్ఛదనం పచ్చదనంలో ఫ్రై డే కార్యక్రమం

**అక్షర విజేత సిద్దిపేట** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నేడు పట్టణంలోని 5,41 వార్డులలో ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు కౌన్సిల్ సభ్యులతో కలిసి ఫ్రై డే మరియు వార్డులో ప్రతి ఇంటికి మొక్కలను పంచటం జరిగింది. శ్రీనగర్ కాలనీలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మందార మొక్కను నాటడం జరిగింది. మొక్కను నాటాము మొక్క నీడను, పండ్లను ఇచ్చేవరకు మొక్కకు నీరు పోసి కాపాడాలని పాఠశాల ఉపాద్యాయునికి మరియు విద్యార్థులకు సూచించారు. అనంతరం వార్డులో తిరుగుతూ ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయటం జరిగింది. కాలనీలో రాధా మధుకర్ అనే వ్యక్తి ఇంటి అవరణలో పచ్చదనం విరిసెల మొక్కలను పెంచడం పట్ల వారిని అభినందించి వారికి మొక్కలను అందచేయటం జరిగింది. సిద్దిపేట పట్టణం పచ్చదనానికి ఎంతో కృషి చేస్తున్నటువంటి ప్రజా ప్రతినిధులకు ,సిబ్బందికి తన నివాసంలో పెరిగినటువంటి మామిడి పండ్లను ఇవ్వడం జరిగింది. మొక్కలు పంపిణీ చేస్తున్న సందర్భంలో కాలనీలో ఆరుబయట బకెట్ లో నిలువ నీరు ఉండడం గమనించి వెంటనే నీటిని తొలగించారు. వర్షాకాలం దృష్ట్యా ఇంటి ఆవరణలో ఇళ్లల్లో నిలువ నీరు ఉంచకూడదని దాని వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపిస్తాయని అవగాహన కల్పించారు. ఇప్పటికె సిద్దిపేట పట్టణంలో ప్రతి వార్డులో ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని పట్టణ ప్రజల సైతం ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో పాల్గొని నిలువ నీటిని తొలగించాలన్నారు.అనంతరం భారత్ నగర్ లో సైతం ప్రతి ఇంటికి పూలు,పండ్ల మొక్కలను పంపిణీ చేస్తూ ఫ్రై డే డ్రై డే నిర్వహించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు వినోద్ గౌడ్,సాయన్న సుందర్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వీర హనుమాన్ నాగులమ్మని దర్శించుకున్న కల్వకుంట్ల రవీందర్ రావు.



**అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన వీర హనుమాన్ నాగులమ్మలను శుక్రవారం నాగుల పంచమి పర్వదినాన నాగులమ్మను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన వీర హనుమాన్ నాగులమ్మలను దర్శించుకోవడం వల్ల ఎంతో ఆనందంగా ఉందని, నాగులమ్మ ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్,నాయకులు బబ్బురి రాములు గౌడ్,గుర్రాల ఆంజనేయులు,పొయిల శీను,తోట ఆంజనేయులు, బాలకృష్ణ,ఆలయ పూజారి మాధవి,భక్తులు తదితరులు ఉన్నారు.

# కాకర్ల గ్రామ పంచాయతీ అభివృద్ధికి బాధ్యతగా కృషి చేశా

## ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్



**అక్షర విజేత, జూలూరుపాడు** మండల ప్రజా పరిషత్ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సభ్యులను అధికారులు, ఉద్యోగులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాకర్ల ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తనపై ఎంతో నమ్మకంతో ఎంపీటీసీగా నన్ను గెలిపించిన ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయలేదని అన్నారు. ఎంపీటీసీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామాభివృద్ధి కోసం ఆలోచన చేయటం జరిగిందని తెలిపారు. ప్రధానంగా కాకర్ల గ్రామపంచాయతీలో అంతర్గత రహదారులు, సైడ్ డ్రైన్ నిర్మాణం కోసం దృష్టి సారించానని అన్నారు. వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు లావిడియా రాములు నాయక్, ప్రస్తుత శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, మాజీ ఎంపీలు, పలువురు ప్రముఖులతో పాటు అన్ని శాఖల అధికారుల సహాయ సహకారాలతో గ్రామంలో కోట్ల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిబంధనల ప్రకారం నిధులు వచ్చినా గాని, పెద్దల సహకారంతో ప్రత్యేక నిధులు మంజూరు కోసం కృషి చేసినట్లు తెలిపారు.గ్రామంలోని చీమకుర్తి గోపయ్య ఇంటి నుంచి కంపసాటి రాజు ఇంటి వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం, చప్పిడి కోటయ్య ఇంటి నుంచి కూచిపూడి భారతమ్మ ఇంటి వరకు, బెజవాడ నాగయ్య ఇంటి నుంచి కుక్కల నరసింహ ఇంటి వరకు, బత్తుల బ్రహ్మయ్య ఇంటి నుండి చెవుల శేషయ్య ఇంటి వరకు, కంపసాటి వెంకన్న ఇంటి నుండి కూరాకుల వెంకట నర్సయ్య ఇంటి వరకు, బెజవాడ రాంబాబు ఇంటి నుండి చప్పిడి కోటయ్య ఇంటి వరకు, ఆనంగి రాఘవులు ఇంటి నుండి చిమట ముత్తయ్య ఇంటి వరకు, కంపసాటి వెంకట నారాయణ ఇంటి నుండి ఏరిదేసి పుల్లారావు ఇంటి వరకు, పదిమల నాగయ్య ఇంటి నుండి శివరాత్రి శీను ఇంటి వరకు, ఎస్కె ఖాసిం ఇంటి నుండి బ్రహ్మంగారి గుడి వరకు, రాజబోయిన శ్రీను ఇంటి నుండి పెంటే వెంకటనారాయణ ఇంటి వరకు, హరి శ్రీధర్ ఇంటి నుండి జల్లిక రాదయ్య ఇంటి వరకు, సొబ్బని నాగభూషణం ఇంటి నుండి గుంజి లక్ష్మి ఇంటి వరకు, పోలూరి అప్పయ్య ఇంటి నుండి మంద ముత్తయ్య ఇంటి వరకు, చాట్ల అశోక్ ఇంటి నుండి మిరియాల నాగేష్ ఇంటి వరకు, కిన్నెర భాస్కర్ ఇంటి నుండి మంద కృష్ణ ఇంటి వరకు, కాకటి గోపాలరావు ఇంటి ముందు సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వివరించారు. అంతేగాక కొమ్ముగూడెం, గిద్దలగూడెం, గురవాగుతండా వయా కాకర్ల గ్రామాల మీదుగా అనంతారం వరకు జరిగిన తారు రోడ్డు నిర్మాణంలో కూడా తన కృషి ఉందని అన్నారు. మిల్లు రాజు ఇంటి నుండి బ్రహ్మంగారి గుడి మీదుగా కంచి స్వామి ఇంటి వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణంతోపాటు రోడ్డుకి రెండు వైపులా సైడ్ డ్రైన్ నిర్మాణం జరిగిందన్నారు. ముఖ్యంగా ఎత్తయిన పాలగుట్టపై కొలువుదీరి ఉన్న శ్రీ సంతాన వేణుగోపాల స్వామి గుడి పైకి సిమెంట్ రోడ్డు నిర్మాణం కూడా తన హాయంలో జరగటం, ఇందులో తన భాగస్వామ్యం ఉండటం ఆనందంగా ఉందన్నారు. వీటితోపాటు ప్రభుత్వ పథకాలు అయిన రైతు వేదిక, డంపింగ్ యార్డ్ నిర్మాణాలు, పల్లె ప్రకృతి వనాల ఏర్పాటులో కూడా పూర్తిగా తన భాగస్వామ్యం ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

# కోటిలింగేశ్వర ఆలయంలో శ్రావణమాసం పూజలు

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట పట్టణంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం కోటిలింగేశ్వర ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివున్ని దర్శించుకుని భక్తి పారవశ్యంతో మొక్కుకున్నారు. పూజా కార్యక్రమంలో భాగంగా స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. అనంతరం ధూప దీప నైవేద్యాలతో మహా మంగళ హారతి సమర్పించారు.

# ముదిగొండ ఇన్చార్జి విద్యాశాఖాధికారి గా శ్యాంసన్

**అక్షర విజేత ముదిగొండ:-** ముదిగొండ మండల విద్యాశాఖ ఇంచార్జి అధికారిగా శ్యామ్సన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్చార్జి ఎంఈఓ గా పనిచేసిన బి.వి.రామాచారి సెలవు పై యూఎస్ఏ వెళ్లిపోవడంతో ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న సామ్సన్ కు బాధ్యతలు అప్పగించారు. ఈ ప్రధానోపాధ్యాయుడు ప్రస్తుతం కొణిజర్ల చింతకాని మండలాల ఇన్చార్జిఎంఈఓగా కూడా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలోగురువారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కల పంపిణీ చేయడం జరిగింది.దామరకుంట గ్రామానికి చెందిన ఎండి. ఖలీల్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 15500 రూపాయలు చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పత్తి నర్సింలు, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు వనం ఆంజనేయులు యాదవ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్కల రాజు , ఓసి సెల్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,కార్యదర్శి పత్తి శంకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

## తుంబూరు దయాకర్ రెడ్డి

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పొంగులేటి క్యాంప్ ఆఫీసు ఇన్ చార్జ్ తుంబూరు దయకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ హెచ్ 16 ఐఎన్టీయూసీలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ , నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం టూ బోనకల్ అడ్డా డ్రైవర్లు చేరడం జరిగింది. పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కేవలం నాలుగు చట్టాలుగా మార్చడం సరికాదని అన్నారు. కార్మికులకు అండగా ఐఎన్టీయూసీ ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సత్తార్ మియా , ప్రధాన కార్యదర్శులు బొడ్డు సైదులు, తోట సైదులు ,ఉపాధ్యక్షులు మధు గౌడ్ నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు జానీ, కుక్కల రామకృష్ణ, సహయ కార్యదర్శి రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ యం వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com